




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం 29 అక్టోబర్ 2025

# వర్ధిల్లు వెయ్యేళ్లు.... జీవించు నూరేళ్లు...!

- ఊరువాడ పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలు
- బైక్ ర్యాలీలతో హోరెత్తిన ఉమ్మడి ఖమ్మంజిల్లా
- రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాల నిర్వహణ
- వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఖమ్మం ఎంపీ ఆర్ఆర్ఆర్







**ఖమ్మం (సూర్య బ్యూరో):**

వర్ధిల్లు వెయ్యేళ్లు.... జీవించు నూరేళ్లు.... తరించే నీవాళ్లు... స్మరిస్తూ అయినోళ్లు ... నేలతల్లి గొంతుఎత్తి పల్లెలన్నీ పళవించి తెలిపినాయి నీకూ ఈ క్షణం జన్మదిన శుభాకాంక్షలే అంటూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఊరువాడ తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలను మంగళవారం అట్టహాసంగా నిర్వహించారు. పొంగులేటి అభిమానులు బైక్ ర్యాలీలతో ఉమ్మడి ఖమ్మంజిల్లాను హోరెత్తించారు. పురవీధులన్నీ శీనన్న కటౌట్లు, ప్లెక్సీలు, భారీ హోర్డింగ్ లతో నిండిపోయాయి. ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని ప్రతీ పల్లెల్లో శీనన్న పుట్టిన రోజు వేడుకల కోలాహలమే కనిపించింది. రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పొంగులేటి శీనన్న పిలుపు మేరకు ఆయన అభిమానులు, కాంగ్రెస్ నేతలంతా సమాజ, సామాజిక కార్యక్రమాల్లోనే నిమగ్నమయ్యారు.

**- ఖమ్మం, కూసుమంచి క్యాంపు కార్యాలయాల్లో....**

మంత్రి పొంగులేటి ఖమ్మం, కూసుమంచి క్యాంపు కార్యాలయాల్లో పుట్టినరోజు సంబురాలు అంబరాన్నంటాయి. ఖమ్మం క్యాంపు కార్యాలయంలో క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, రక్తదాన శిబిరాలను

2లో...

### ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో

# మా జోక్యం లేదు

-యూనియన్ ఎన్నికల్లో ఏనాడు తలదూర్చలేదు

-యూనియన్ ఎన్నికలు పార్టీలకు అతీతంగా ఉండాలి

-కొందరు పోటీదారులు తన మద్దతు మాకేనంటూ ప్రచారం పట్ల మంత్రి తుమ్మల ఆగ్రహం

-ప్రచారం ఖండించిన మంత్రి తుమ్మల



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ యూనియన్ ఎన్నికల్లో తన పేరు చెప్పి కొందరు పోటీదారులు ప్రచారం చేయడాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖండించారు. ఏ యూనియన్ ఎన్నికల్లో తన నలభై ఏళ్ల రాజకీయ జీవితంలో ఏనాడు జోక్యం చేసుకోలేదనీ, కార్మిక సంఘాలు ట్రేడర్స్ యూనియన్ ఎన్నికలు పార్టీలకు అతీతంగా సభ్యులకు ఇష్టమొచ్చిన వారిని ఎన్నుకునే ప్రజాస్వామ్యం ఉండాలని మంత్రి తుమ్మల అభిప్రాయం వ్యక్తం చేశారు. ....నవంబర్ 16 న జరగనున్న ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో ఎవ్వరికి బహిరంగ మద్దతు తెలపలేదని, కొందరు పోటీదారులు తన పేరుతో ప్రచారం చేయడం పట్ల మంత్రి తుమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ప్యానెల్ ఎన్నికైనా వర్తక వ్యాపార సంస్థలు వ్యాపారులు ఖమ్మం అభివృద్ధిలో భాగస్వాములు కావాలని,ఎవ్వరు యూనియన్ లో ఉన్నా అరాచకం బెదిరింపులు లేకుండా ఖమ్మం లో ప్రశాంతంగా వాణిజ్య వ్యాపార కార్యకలాపాలు జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని మంత్రి తుమ్మల తెలిపారు. ....ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో ఏ వ్యాపారి కూడా తన పేరుతో ప్రచారం చేసి ఎవ్వరిని ప్రలోభ పెట్టొద్దని అలాంటి వారిని గుర్తించి చర్యలు విషయంలో రాజీ పడేది లేదని మంత్రి తుమ్మల హెచ్చరించారు.

## నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్‌కు అత్యంత ప్రతిష్టాత్మకమైన రెండు ఐ యస్ ఓ సర్టిఫికేట్లు



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ కు అత్యంత ప్రతిష్టాత్మకమైన రెండు ఐ యస్ ఓ సర్టిఫికేట్లు దక్కినాయని ఈ రెండు సర్టిఫికెట్లను ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క చేతుల మీదుగా మధిర కార్యక్రమంలో ఎన్పీడీసియల్ సీఎండీ కి అందచేసారు.విద్యుత్ పంపిణీ కార్యకలాపాలు, సబ్‌స్టేషన్ల నిర్వహణ, సబ్‌స్టేషన్ నిర్మాణాల్లో అత్యుత్తమ నాణ్యతను గుర్తిస్తూ ఐ యస్ ఓ 9001:2015 క్వాలిటీ మేనేజ్‌మెంట్ సిస్టమ్ సర్టిఫికేట్ ప్రదానం

2లో...

### తుఫాన్‌లలో కూడా అంతరాయం లేని

# విద్యుత్ సరఫరా దిశగా చర్యలు.....

**-మధిరలో విద్యుత్ రంగం ఆధునీకరణకు నాంది**

**-27.76 కోట్లతో భూగర్భ విద్యుత్ కేబుల్ పనులకు శ్రీకారం**

**-మధిర పట్టణంలో భూగర్భ విద్యుత్ కేబుల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం**



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

భారీ వర్షాలు, తుఫాన్ల సమయంలో కూడా మధిర పట్టణంలోని ప్రజలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా దిశగా చర్యలు చేపట్టామని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం 27.76 కోట్ల వ్యయంతో చేపట్టిన భూగర్భ విద్యుత్ కేబుల్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యం నెరవేరాలంటే విద్యుత్ శాఖ చాలా కీలకమని, ప్రతి రంగ అభివృద్ధికి నాణ్యమైన విద్యుత్ సరఫరా కీలకమని అన్నారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రం ఎదగాలని పాలసీలను

2లో...

సూర్య

బుధవారం 29 అక్టోబర్ 2025

# ఆన్లైన్ ఓపెన్ హౌస్ ప్రారంభించిన పోలీస్ కమిషనర్





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రజా సంక్షేమం, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు ఉపయోగించే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతోనే నేరాలు నియంత్రణలో ఉన్నాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. పోలీస్ అమరవీరులసంస్మరణ దినోత్సవాలను (ఫ్లాగ్ డే) పురస్కారించుకొని సిటీ ఆర్మడ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో మంగళవారం ఏర్పాటు చేసిన ఆన్లైన్ "ఓపెన్ హౌస్" కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ ప్రారభించారు. పోలీసులు వినియోగించేఫింగర్ ప్రింట్ యూనిట్, బాంబ్ డిస్పోజల్, పోలీస్ జగిలాలు శ్రమించే తీరు, పనివిధానం, సైబర్ నేరాలను పసిగట్టే విధానాలు, బ్రీత్ ఎనలైజర్స్ తదితరాలపై విద్యార్థులకు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. చోరీలు, హత్యలు మాదకద్రవ్యాలను జాగిలాలు నేరగాళ్లను గుర్తించే విధానం, బాంబులు కనిపెట్టే తీరు తదితరాల ప్రదర్శన విద్యార్థులను ఆశ్చర్యచకితులను చేసింది. డాగ్ స్క్వాడ్ విన్యాసాలు అలరించాయి. నేరస్తులను, బాంబులను గుర్తించటం, క్రమశిక్షణతో డాగ్ హ్యాండీలర్స్ ఆదేశాలు పాటించే తీరు విద్యార్థులను ఆకర్షించాయి. పోలీస్ అధికారులు విద్యార్థులతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా అమరవీరుల సంస్మరణ దినం ఔన్నత్యాన్ని వివరించారు. పోలీస్ శాఖ వినియోగించే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, క్లూస్ టీం, కమ్యూనికేషన్స్, డాగ్ స్క్వాడ్ విన్యాసాలు, పనితీరును వివరించారు. కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి, ఏసీపీలు నర్సయ్య, సుశీల్ సింగ్, ఆర్ఐ కామరాజు, శ్రీశైలం, సురేష్, సాంబశివరావు, క్లూస్ టీమ్ ఇన్స్పెక్టర్ నరేష్, ఐటి కోర్ టీమ్ హేమనాథ్ పాల్గొన్నారు.



# వర్థిల్లు వెయ్యేళ్లు.... జీవించు నూరేళ్లు...!





మొదటిపేజీ తరువాయి

నిర్వహించారు. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి హాజరై కేక్ కటింగ్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.

**ఉమ్మడి ఖమ్మంజిల్లా వ్యాప్తంగా....**



ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా శీనన్న పుట్టిన రోజు సంబురాలను కోలాహలంగా నిర్వహించారు. వరంగల్ క్రాస్ రోడ్డులో వెంపటి రవి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించారు. మెఫీ మానసిక వికలాంగుల కేంద్రంలో భూక్య సురేష్ నాయక్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. నేలకొండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తిరుమలాయపాలెం మండలంలో బెల్లం శ్రీను ఆధ్వర్యంలో శీనన్న జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముదిగొండ మెయిన్ సెంటర్ లో దేవరపల్లి అనంత రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఎం.వి. పాలెంలో మందపల్లి నాగమణి ఆధ్వర్యంలో శీనన్న జన్మదిన వేడుకలను నిర్వహించారు. గ్రెయిన్ మార్కెట్ ఏరియాలో భీమనాథుల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో, ఖమ్మం ఖానాపురంలో ని శ్రీ అభయ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో అయ్యప్పస్వాములకు డీసీసీ నాయకులు గుర్రాల శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కాల్వఒడ్డులో అన్న క్యాంటీన్ లో మద్ది కిశోర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. 60వ డివిజన్ కార్పొరేటర్ బద్దె నిరంజన్ ఆధ్వర్యంలో రామన్నపేటలో కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఖమ్మం నగరంలో పారా ఉదయ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి, బాణాసంచాలను కాల్చారు. మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథబాబు ఆధ్వర్యంలో వెంకటగిరిలో కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండల కేంద్రంలో ఉడుముల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, బైక్ ర్యాలీ కార్యక్రమాలను నిర్వహించారు. సింగరేణి మండలంలో జరిగిన శీనన్న జన్మదిన వేడుకల్లో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాసు నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. ఇంకా అనేక ప్రాంతాల్లో శీనన్న జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.

# ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో మా జోక్యం లేదు

మొదటిపేజీ తరువాయి

పార్టీలకు అతీతంగా సభ్యులకు ఇష్టమొచ్చిన వారిని ఎన్నుకునే ప్రజాస్వామ్యం ఉండాలని మంత్రి తుమ్మల అభిప్రాయం వ్యక్తం చేశారు.....నవంబర్ 16 న జరగనున్న ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో ఎవ్వరికి బహిరంగ మద్దతు తెలపలేదని, కొందరు పోటీదారులు తన పేరుతో ప్రచారం చేయడం పట్ల మంత్రి తుమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ప్యానెల్ ఎన్నికైనా వర్తక వ్యాపార సంస్థలు వ్యాపారులు ఖమ్మం అభివృద్ధిలో భాగస్వాములు కావాలని,ఎవ్వరు యూనియన్ లో ఉన్నా అరాచకం బెదిరింపులు లేకుండా ఖమ్మం లో ప్రశాంతంగా వాణిజ్య వ్యాపార కార్యకలాపాలు జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని మంత్రి తుమ్మల తెలిపారు.....ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో ఏ వ్యాపారి కూడా తన పేరుతో ప్రచారం చేసి ఎవ్వరిని ప్రలోభ పెట్టొద్దని అలాంటి వారిని గుర్తించి చర్యలు విషయంలో రాజీ పడేది లేదని మంత్రి తుమ్మల హెచ్చరించారు.

# నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్‌కు అత్యంత ప్రతిష్టాత్మకమైన రెండు ఐ యస్ ఓ సర్టిఫికేట్లు దక్కినాయని

మొదటిపేజీ తరువాయి

చేయబడిందనీ ఇదో ఎంతో గర్వ కారణమని అన్నారు.అదేవిధంగా, ఉద్యోగుల భద్రతపై అనునిత్యం తీసుకుంటున్న చర్యలకు గాను అలాగే విద్యుత్ అధికారుల పల్లె బాట, పట్టణ బాట వంటి కార్యక్రమాలు , భద్రతా నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తూ సంస్థ అనుసరిస్తున్న సురక్షా ప్రమాణాలను గుర్తిస్తూ ఐ యస్ ఓ 45001:2018 ఆక్యుపేషనల్ హెల్త్ అండ్ సేఫ్టీ మేనేజ్‌మెంట్ సర్టిఫికేట్ కూడా ప్రదానం చేయబడిందనీ పేర్కొన్నారు.ఈ ప్రతిష్టాత్మక సర్టిఫికేట్లు %న్వీ% ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థచే జారీ చేయబడ్డాయి. తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారిగా %చీూణజూ% సంస్థ రెండు %×ూూ (9001 ౘ% 45001) సర్టిఫికేట్లను పొందడం ద్వారా కార్యనిర్వహణలో అత్యుత్తమ పనిప్రదేశాలలో , భద్రత పరంగా ఒక మైలురాయి నిలుస్తుందని స్పష్టం చేశారు.

## తుఫాన్ లలో కూడా అంతరాయం లేని విద్యుత్ సరఫరా దిశగా చర్యలు.....

మొదటిపేజీ తరువాయి

రూపొందించుకొని ప్రభుత్వం సీరియస్ గా పని చేస్తుందని తెలిపారు.పట్టణ ప్రజలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించాలని లక్ష్యంతో భూగర్భ విద్యుత్ కేబుల్ వ్యవస్థ ఏర్పాటుకు చర్యలు చేపట్టామని అన్నారు. మధిర పట్టణ పరిధిలో ముందస్తుగా 27 కోట్ల 76 లక్షల రూపాయలు ఖర్చు చేస్తూ 3.5 కిమీ 33 కేవి లైన్, 17.3 కిలో మీటర్ల 11కేవి లైన్, 15 కిలోమీటర్ల ఎల్.టీ. లైన్ భూగర్భంలో వేయడం జరుగుతుందని అన్నారు. మధిర సబ్ స్టేషన్ నుంచి ఆత్కూరు రింగ్ రోడ్డు, విజయవాడ రోడ్డు లోని హెచ్.పి. గ్యాస్ గోడౌన్ (రెండు వైపులా), వైయస్సార్ విగ్రహం నుండి అంబర్ పేట చెరువు వరకు ప్రస్తుత 11 కేవి ఓవర్ హెడ్ లైన్లను భూగర్భంలో మార్చుటకుప్రతిపాదించామని, నందిగామ బైపాస్ రోడ్డు హెచ్.పి. పెట్రోల్ బంకు నుండి డంప్ యార్డ్ వరకు భూ గర్భ విద్యుత్తు లైన్ పనులు ప్రతిపాదించామని అన్నారు.భూగర్భ విద్యుత్ లైన్లు వేయడం వల్ల మధిర పట్టణంలో వైర్లు వేలాడకుండా అందంగా కనపడుతుందని, కాలుష్యం, విద్యుత్ ప్రమాదాలు తగ్గుతాయని, రోడ్ల పక్కన మంచి చెట్లు పెంచుకోవచ్చని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో కనీసం ఒక విద్యుత్ అంబులెన్స్ అందుబాటులో ఉండాలని అన్నారు. విద్యుత్ సమస్యలపై 1912 ద్వారా వచ్చిన ఫిర్యాదులను వెంటనే హాజరు కావడం జరుగుతుందని అన్నారుఇందిరా గిరి జల వికాసం క్రింద సోలార్ పంప్ సెట్ల ద్వారా సాగు నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గ్రీన్ ఎనర్జీ పెంపు లక్ష్యంగా ప్రత్యేక పాలసీ తీసుకొని వచ్చామని, మహిళా సంఘాలతో రూరల్ ప్రాంతాల్లో విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్పిడిసిఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాష్ట్ర హస్తకళల సంస్థ అభివృద్ధి చైర్మన్ నాయుడు సత్యనారాయణ, ఎన్పిడిసిఎల్ ఎస్ఇ శ్రీనివాసాచారి, ఆర్ అండ్ బి ఇఇ తానేశ్వర్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పండితాపురంలో ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు

## -కేక్ కట్ చేసిన మల్లి బాబు యాదవ్

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు పొంగులేటి ముఖ్య అనుచరుడు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పొంగు లేటి అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ పొంగులేటి శ్రీనన్న అభిమానులకు ఈరోజు ఒక పండుగ రోజు అని, పుట్టినరోజులు అందరికీ వస్తాయి, సంవత్సరాలు క్యాలెండర్లు మాత్రమే మారుతు ంటాయని, పుట్టినందుకు జీవితంలో ఏదైనా సేవ చేయాలని తపన పడేవాళ్లు కొంతమంది మాత్రమే ఉంటారని, అలాంటి వ్యక్తుల జాబితాలో మన పొంగులేటి శ్రీనన్న అన్నా నాకు ఆపద ఉందని పిలిస్తే ఎక్కడ ఉన్నా మనకు ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని సహాయం చేసే వ్యక్తి అని, అభివర్ణించారు. ప్రజల కోసం నిత్యం శ్రమిస్తూ, చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి వ్యక్తిని గుర్తుపట్టి పలకరించుకుంటూ క్షేమ సమాచారాలు తెలుసుకుంటూ ఎవరికి ఏమి కావాలో తెలుసుకుని వాటిని అక్కడికక్కడే పరిష్కరించుకుంటూ ముందుకెళ్తే ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నాయకుడు పొంగులేటి అని, నేడు మంత్రిగా ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తూ గతంలో ఎవరు చేయలేని విధంగా భూ సంస్కరణలు చేపట్టి ప్రతి యజమానికి భూమిపై శాశ్వతమైన హక్కు కల్పించే విధంగా సంచలనమైన నిర్ణయాలు తీసుకున్నారని, కాంగ్రెస్



పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఇల్లు లేని పేదలను గుర్తించి 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తూ ఎక్కడ అవినీతికి ఆస్కారం లేకుండా, ఎవరికి డబ్బులు ఇవ్వకుండా ప్రతి సోమవారం ఇండ్ల యొక్క స్థితిని బట్టి డైరెక్ట్ గా ఇంటి యజమాని ఖాతాలో డబ్బులు వేయడం జరుగుతుందని, ఒక మంత్రి గానే కాకుండా ఒక మహా వ్యక్తిగా దమ్ము ధైర్యం ఉన్న కీర్తిశేషులు దివంగత నేత డాక్టర్ వైయస్సార్ తర్వాత ఇలాంటి వ్యక్తిని చూస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ పతే మహమ్మద్, బానోతు నరసింహ నాయక్, మేకపోతుల మహేష్ జక్కంపూడి వెంకటేశ్వర్లు అంబడిపూడి సత్యం, మేకల మల్లికార్జునరావు ఎస్ కే రబ్బానీ పాషా, మేకల మహేష్ బాబు శీలం పుల్లయ్య, గుగులోత్ రవి దే రంగుల తిరపయ్య రాయల నాగ శంకర్, చల్ల మల్లయ్య, భూక్య నాగేంద్రబాబు పాడబండ్ల ప్రసాదు, బండి లక్ష్మీనర్సు, బండి ఉపేందర్, చల్ల పెద్ద మల్లయ్య, బండి ఎల్లయ్య, జలగం శ్రీను, మేకల లక్ష్మీనారాయణ, బానోతు లక్ష్మ చింతల వెంకటేశ్వర్లు, బొడ్డు లక్ష్మీనారాయణ తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువులో బాగా రాణించాలి: మిట్టపల్లి నాగి

**వైరా సూర్య ఆర్సీః**

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే సూచనలు సలహాలు వింటూ చదువులో బాగా రాణించాలని తద్వారా తమ భవిష్యత్తుకు బంగారు బాటలు నిర్మించుకోవాలని ఆయన మాట్లాడినారు. వాసవి క్లబ్ వైరా వైభవం అధ్యక్షులు రాయల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి యొక్క పుట్టినరోజు పురస్కరించుకొని మిట్టపల్లి నాగేశ్వ రరావు (నాగి) యొక్క సహకారంతో స్థానిక (గుట్ట బడి) సిపిఎస్ పాఠ శాల యందు విద్యార్థిని విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేసిన అనంతరం నోట్ పుస్తకాలు మరియు రాత సామగ్రిని అందజేస్తూ వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎంతోమంది నేడు ఉన్నత స్థానాల్లో ఉన్నారని ప్రభుత్వ పాఠశాలకు చేయూత ఇవ్వాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఇక్కడ నిర్వహిస్తున్నామని వారు తెలిపినారు వాసవి క్లబ్ జిల్లా అధికారి పెనుగొండ ఉపేంద్ర రావు మాట్లాడుతూ ఈ పాఠశాలకు భవిష్యత్తులో మరిన్ని సదుపాయాలు కల్పించే దిశగా వాసవి క్లబ్ వైభవం వారు కృషి చేస్తారని పిల్లలు తమ తల్లిదండ్రులకు గుర్తింపు వచ్చే విధంగా కృషి చేయాలని ఆయన తెలియజేసినారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. శ్రీనివాసచారి మాట్లాడుతూ తమ పాఠశా





లకు సహాయాన్ని అందించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు.

ఈ కార్యక్రమంలో కార్యదర్శి గొండేల రవికుమార్ కోశాధికారి మైలవరపు శ్రీనివాసరావు సహాయ కార్యదర్శి గొండేల చరణ్ జిల్లా బాధ్యులు తాడికొండ రాము కొణతం రాజారావు, మొరిశెట్టి జనార్ధన్, ఆత్మ కమిటీ డైరెక్టర్ జాలాది రామకృష్ణ, నాళ్ల రమేష్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు లక్ష్మి, వాసు, సల్మా పద్మ, కృష్ణకుమారి పాల్గొన్నారు.

# అప్రమత్తతతోనే ప్రమాదాలను చాకచక్యంగా నివారించవచ్చు

## – సత్తుపల్లి ఆర్టీసీ డీఎం ఊటుకూరి సునీత.

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

అప్రమత్తతతోనే ప్రమాదాలను చాకచక్యంగా నివారించవచ్చని సత్తుపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ ఊటుకూరి సునీత పేర్కొన్నారు. అగ్ని ప్రమాదాలను అరికట్టేందుకు, నివారణ పద్ధతులు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సత్తుపల్లి ఆర్టీసీ డిపోలో అగ్నిమాపక సిబ్బంది అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. మంగళవారం సత్తుపల్లి అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఆర్టీసీ ఉద్యోగులు, డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్స్ కు అగ్ని ప్రమాదం సంభవించిన సమయంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలననే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అగ్నిమాపక అదనపు అధికారి వై వెంకటేశ్వర రావు సిబ్బంది పలు సూచనలు అవగాహన ఇలా గ్యాస్ లీకైన సమయంలో, ప్రమాదాల్లో గాయపడినవారికి ప్రథమ చికిత్స, ముఖ్యంగా ఇళ్లలోని వంట గదిలో గ్యాస్ లీకేజ్ అయినప్పుడు



తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు మంటలను అదుపులోకి తీసుకొచ్చే పరికరాలు, ఏ సమయంలో ఎలాంటి పరికరాలు ఉపయోగించాలన్న వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ప్రజలు ఏదైనా అగ్నిప్రమాదం సంభవించినప్పుడు వెంటనే 101 కి సమాచారం అందించాలన్నారు. అప్రమత్తతతోనే ప్రమాదాలను చాకచక్యంగా నివారించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పీ విజయశ్రీ, ఎంఎఫ్ సిలివేరు సాహితీ, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యాన పంటలను పరిశీలించిన జిల్లా ఉద్యానాధికారి

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**



మండల పరిధిలో గల కూసుమంచి, గట్టుసింగారం గ్రామాలలో ఉద్యాన పంటలైన అరటి, డ్రాగన్ ఫ్రూట్, అయిల్ పామ్ పంటలను జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ అధికారి ఎం.వి.మధుసూదన్ సందర్శించారు. రైతులు సాగు చేస్తున్న ఉద్యాన పంటల సాగు వివరాలను తెలుసుకున్నారు. అలాగే సాగులో మరిన్ని మెలుకువలను వివరించి, ఉద్యాన పంటల ద్వారా అధిక లాభాలను పొందవచ్చని సూచించారు. అలాగే రైతులకు ఉద్యాన పంటల పట్ల గల ఆసక్తి, సాగు విధానం పై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్శనలో పాలేరు ఉద్యాన అధికారిణి పి. అపర్ణ, రైతులు గడ్డి సత్యనారాయణ రెడ్డి, చినుమోలు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన ఆహారంపై అవగాహన

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



పోషణ మాసం సందర్భంగా కొమ్మినేపల్లి రైతు వేదిక లో ఫుడ్ స్టాల్ ఏర్పాటు చేసి తల్లులకు మరియు పిల్లలకు ఆరోగ్యకరమైన ఆహారం పై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ముఖ్యఅతిథిగా హాజరై పౌష్టికాహారం పై తల్లులకు అవగాహనను కల్పించారు. చేతుల పరిశుభ్రత జంక్ ఫుడ్. ఆకుకూరల వినియోగం . ప్రభుత్వ పథకాలు. పిల్లలకు పౌష్టికాహారం ఇంటి వద్ద తయారు చేసి పెట్టవలసిందిగా తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్. పిఎసిఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు. సిడిపిఓ ఎన్ దయామని. జి కృష్ణకుమారి. వీ లలితమ్మ. పి లక్ష్మి. అంగన్వాడి టీచర్లందరూ పాల్గొన్నారు

# గండ గలపాడులో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీ కాల కార్యక్రమం



**వైరా సూర్య ఆర్ సిః**

వైరా మండలం గండగల పాడుగ్రామంలో జరుగుతున్న ఉచిత గాలికు ంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం భాగంగా జిల్లా పశు వైద్యాధికారి బోడపూడి శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో 11 తెల జాతిపశువులు 195 నల్ల జాతిపశువులకు ఈరోజుటీకాలు వేయడం జరిగింది దీనిలో భాగంగా మండల పశు వైద్యాధికారి డాక్టర్ రాకేష్ కుమార్ మాట్లాడుతూ ఈ గాలికుంటు వ్యాధి సంకరజాతి పశువుల్లో ఈ వ్యాధి త్రీవత ఎక్కువగా ఉంటుంది వ్యాధి సోకిన పాడి పశువుల లో పాల దిగుబడి గణనయంగా తగ్గుతుంది ఈ వ్యాధి ఎక్కువగా మార్చి ఏప్రిల్ మరియు ఆగస్టు సెప్టెంబర్ మాసాల్లో వస్తుంది లక్షణాలు నోరు మరియు గిట్టలు బొబ్బలు వస్తాయి జ్వరం త్రీవత 104డిగ్రీల నుంచి 106 డిగ్రీల వరకు ఉంటుంది దీనిలో భాగంగా వైరా మండల సిబ్బంది మరియు గోపాల మిత్రులు పాల్గొ న్నారు వి ఎల్ ఓ కే కృష్ణకుమార్ జేవివో సురేష్ రామలింగ స్వామి ఎల్ ఎస్ ఏ రాము చుక్కారావు రవీందర్ వి ఏ ప్రకాష్ అదేవిధంగా గోపాలమిత్రులు కృష్ణ ప్రభాకర్ నరేష్ వెంకయ్య. పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు...

### -ముఖ్య అతిథిగా హాజరైన దయాకర్ రెడ్డి





**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**

వర్ధిల్లు వెయ్యిళ్లు.. జీవించు నూరేళ్లు.. తరించే నివాళు .. స్మరిస్తే అయినోళ్లు.. నేలతల్లి గొంతు ఎత్తి పల్లెలన్నీ పల్లవించి తెలిపినాయి నీకు ఈ క్షణం జన్మదిన శుభాకాంక్షలు అంటూ రాష్ట్ర రెవెన్యూ, గృహ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వాడవాడలా ఘనంగా జరుపుకున్నారు. ఖమ్మం రూరల్ మండలం ఎం.వీపాలెం గ్రామంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు, శ్రీనన్న అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్ ను కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.

**ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ**

పాలేరు ప్రజల పెద్ద కొడుకుగా ఉండి వారి కష్టాలను తీరుస్తున్నారని మంత్రి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్రెడ్డి అన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలను తీరుస్తున్న గొప్ప నాయకుడని ఆయన కొనియాడారు. రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు కళ్లెం వెంకటరెడ్డి, కాంగ్రెస్ నాయకులు మద్ది మల్లారెడ్డి, బండి జగదీష్, వీరెల్లీ అప్పారావు, తేజావత్ పంతుల్నాయక్, తోట వీరభద్రం, సురేష్, మద్ది వీరారెడ్డి, బోడ వెంకన్న, నాగమణి, కన్నేటి నరసింహారావు, రవి, ముత్యం క్రిష్ణరావు కార్యకర్తలు అధిక పాల్గొన్నారు.ఏదులాపురం మున్సిపాలిటీలో... వెంపటి రవి ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు వరంగల్ క్రాస్ రోడ్డు, జలగంనగర్ తదితర ప్రాంతాల్లో ఘనంగా నిర్వహిం చారు.

కాంగ్రెస్ నాయ కులు వెంపటి రవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ను మంత్రి క్యాంపు కార్యాలయ ఇంచార్జీ తుంబూరు దయాకర్రెడ్డి కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరి హరినాథ్ బాబు, వెంపటి సురేష్, అంబటి సుబ్బా రావు, శేఖర్ రెడ్డి, పి. నరసింహారావు,వడ్లకొండ భుజంగరావు, వేర్పుల వీరయ్య, జూసెట్టి విజయలక్ష్మి,గణపరావు యాదగిరి, భూతం జగన, బీరెల్లి అశోక్ రెడ్డి, రాకేష్ రెడ్డి,కోకురాజు, మెట్టి వీరయ్య, అజ్మీర్అశోక్ నాయక్ తమ్మినేని నవీన్, ఎటుకూరి సుధాకర్,బానోత్ కిషోర్ నాయక్,హరి నాయక్ దివ్య,కందుకూరి వెంకన్న నారాయణ, ఎం. వెంకటేష్ యాదవ్బో, బోయిన సాయి లారీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలు పరిష్కరించాలి

### -ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కు సిపిఐ(ఎం) వినతి
### -ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ హామీ



**వైరా సూర్య ఆర్ సి :-**

వైరా నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రస్తుత పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందని, పేద విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కోసం వెంటనే ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలను పరిష్కరించాలని, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌళిక వసతుల కల్పనపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు. మంగళవారం సిపిఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలను పరిష్కరించాలి కోరుతూ స్థానిక వైరా ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను ప్రభుత్వం బలోపేతం చేయాలని, నిరుపేద విద్యార్థులు చదువుతున్న ప్రభుత్వ విద్యాసంస్థల్లో కనీస మౌళిక సదుపాయాలు కల్పించాలి అన్నారు. సిపిఐ(ఎం) బృందం వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థులు, అధ్యాపకులతో చర్చించి గుర్తించిన ప్రధానమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. శిథిలవ్యవస్థలో ఉన్న పాత భవనాన్ని తొలగించి నూతన భవనాన్ని నిర్మించాలని, ఇంజనీరింగ్ అధికారులు అంచనా వేసిన 3.5 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేయాలని, విద్యార్థులకు లైబ్రరీ ఏర్పాటు చేయాలని, మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మంజూరు చేసిన 25 లక్షల నిధులను వెంటనే విడుదల చేసి అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని, ఫిజికల్ డైరెక్టర్ పోస్టును భర్తీ చేయాలని, బాలబాలికలకు ఎస్ఎం హాస్టల్ స్వంత భవనాలు నిర్మించాలని, విద్యార్థులకు మరుగుదొడ్లను నిర్మించాలని, పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్ మంజూరు చేయాలని, వైరా నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంజూరు చేయాలని, సైన్స్ విద్యార్థులకు ల్యాబ్స్ ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు గేమ్స్ మెటీరియల్ ఇవ్వాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. సిపిఐ(ఎం) వినతికి స్పందించిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలను ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధులు కేటాయింపు చేయించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, డివిజన్ కమిటీ సభ్యులు తుము సుధాకర్,వైరా పట్టణ నాయకులు కొంగర సుధాకర్, పైడిపల్లి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సర్కిల్ ఇన్స్పెక్టర్ కలిసిన ఆదివాసీ సంఘాల నాయకులు..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి అక్టోబర్27)మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎన్.సాగర్ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన శుభాకాంక్షలు తెలియపర్చిన ఆదివాసీ మండల నాయకులు ఈ సందర్భంగా మండలంలో శాంతి భద్రతా వ్యవస్థ,ప్రజా సేవలు పోలీస్ విభాగం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ జరిగింది.సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రజా సేవలో పోలీసులు పోషిస్తున్న కీలక పాత్రను వివరించగా,భవిష్యత్తులో మరింత సమన్వయంతో పనిచేయాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు యర్రబోడు మాజీ సర్పంచ్ కుర్సం సత్యనారాయణ సీనియర్ నాయకులు కారపాటి సీతారాములు పొలంపల్లి మాజీ ఉప సర్పంచ్ ముక్తి కోటేశ్వరరావు సోది కోటేశ్వరరావు,మాజీ ఉప చర్పంచ్ పులసం భద్రం పొడుగు హరీష తదితరులు పాల్గొన్నారు.

# సుభద్రకు ఘన నివాళులు..

### -ఆర్ పి వి సంస్థ ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

సిపిఐ నాయకులు కాకనబోయిన నరసయ్య సతీమణి కాకనబోయిన సుభద్ర అనారోగ్యంతో పరమపదించారు. ఖమ్మం జిల్లా లోని రూరల్ మండలం గొల్లగూడెం ప్రాంతానికి చెందిన సుభద్ర మరణ వార్త సమాచారం అందుకున్న రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ నరసయ్య నివాసానికి చేరుకుని సుభద్ర భౌతిక ఖాయానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు సంతాపం ప్రకటించి, కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తపరిచారు..సంతాపం ప్రకటించిన వారిలో ఆర్ పి వి సంస్థ రాష్ట్ర, జిల్లా నేతలు తదితరులున్నారు.

# పిడిఎస్ యు ఖమ్మంజిల్లా 23వ మహాసభలను జయప్రదం చేయండి

### - డాక్టర్ భూక్యా రమేష్ ఆహ్వాన సంఘం అధ్యక్షులు



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సమ సమాజ స్థాపన కోసం విద్యార్థుల హక్కుల కోసం నిరంతరం పోరుసలిపిన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు ఖమ్మం జిల్లా 23వ మహాసభలు సత్తుపల్లి పట్నంలో నవంబర్ 4 న నిర్వహించడం జరుగుతుందని ఈ యొక్క మహాసభలకు సామాజిక స్ఫూర్తితో విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని మహాసభ ఆహ్వాన సంఘం అధ్యక్షులు డాక్టర్ భూక్యా రమేష్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా రంగంలో తీసుకు వస్తున్న విద్యార్థి వ్యతిరేక సంస్కరణలపై, పోరాడాలని,ప్రభుత్వ విద్యారంగ బలోపేతం చేయాలని వారు అన్నారు.

స్థానిక నీలం రాంచంద్రయ్య భవన్ నందు ఏర్పాటు చేసిన పి డి ఎస్ యూ ముఖ్యల సమావేశం లో వారు పాల్గొని పిలుపునిచ్చారు. సందర్భంగా వారు మాట్లాడుతూ 1960 దశకం చివరిలో దేశంలో, ప్రపంచంలో వెల్లువల ముందుకొచ్చిన అనేక సామ్రాజ్యవాద వ్యతిరేక, ప్రజాతంత్ర, జాతి విముక్తి విప్లవోద్యమాల ప్రభావంతో ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా పి.డి.ఎస్.యు. పురుడు పోసుకున్నది. జార్జ్ రెడ్డి, జంపాల చంద్రశేఖర ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, కొలశంకర్, చేరాలు, రంగవల్లి, వరహాలు, రమణయ్య, సాంబయ్య లాంటి ఎందరో విప్లవ విద్యార్థి వీరులు విద్యార్థుల హక్కుల కోసం, శాస్త్రీయ విద్యా, సమానత్వ సమాజ స్థాపనను కాంక్షిస్తూ విద్యార్థి ఉద్యమంలో అమరులు అయ్యారు. ఎన్నో సామాజిక, ప్రజాతంత్ర విప్లవోద్యమాలకు పురిటిగడ్డ ఆయన చారిత్రాత్మక సత్తుపల్లి కేంద్రంలో పి.డి.ఎస్.యు ఖమ్మంజిల్లా మహాసభల నిర్వహణకు పూనుకుంటున్నామని, ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు, విద్యార్థులు మహాసభల విజయ వంతానికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి. పి డి ఎస్ యూ జిల్లా కార్యదర్శి వెంకటేష్ నాయకులు నవీన్, ఈశ్వర్, సాధిక్ పాషా, ఫారిద్ , చేన్నకేశ్వర్, శ్రీను పాల్గొన్నారు.

## ఘనంగా పొంగిలేటి జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే మట్ట....**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం నాడు రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ,సత్తుపల్లి పట్టణం, మండలం కాంగ్రెస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసినరు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లడుతు రాష్ట్ర రెవిన్యూ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఉంటూ ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు, సత్తుపల్లి పట్టణం, మండలం కాంగ్రెస్ నాయుకులు,గ్రామ కాంగ్రెస్ నాయుకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయుకులు, నాయుకులు, తదితరులు పాల్గొన్నారు.

## జై.. పొంగులేటి .. గళమెత్తిన అభిమానం

**- తిరుమలాయపాలెం మండలంలో ప్రతి వాడలో ఉవ్వెత్తున బర్త్ డే సంబురాలు**

**- హ్యాపీ బర్త్‌డే పొంగులేటి శ్రీనన్న అంటూ వీధి వీధినా వినిపించిన అభిమాన గళం**





**తిరుమలాయ పాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
తమ కష్టాలను పరిష్కరించగల ధీశాలి పొంగులేటి అని ఖమ్మం వాసుల నమ్మకం. ఆ నమ్మకానికి మంగళవారం పుట్టిన రోజు కావడంతో తిరుమలాయపాలెం మండలం యావత్తు సంబురాలలో మునిగి తేలిం ది. రాష్ట్ర రెవెన్యూ.గృహనిర్మాణ. సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్, జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేశారు, ఈ వేడుకలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మధ్య ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పొంగులేటి శీనన్న అభిమానులు,వర్ధిల్లు వెయ్యేళ్లు..
జీవించు నూరేళ్లు.. తరించే నీవాళ్ళు.. స్మరిస్తూ అయినోళ్లు.. నేలతల్లి గొంతు ఎత్తి పల్లెల్లన్నీ పల్లవించి తెలిపినాయి నీకు ఈ క్షణం జన్మదిన శుభాకాంక్షలే అంటూ బర్త్ డే వేడుకను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.ప్రజలు, అభిమానులు, కాంగ్రెస్ నాయకులు తమ అభిమాన నాయకుని జన్మదిన వేడుకలలో తమ ప్రియతమ నాయకుని పై ఉన్న ప్రేమ అభిమానాన్ని ఫ్లెక్సీలు కట్టి బాణాసంచాలు పేల్చి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నల్లమల్ల ప్రతాప్, నంద్యాల శ్యాంసుందర్ రెడ్డి.పోట్ల కిరణ్ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు నల్లమల్ల నీరన్ కుమార్,గద్దల సుధాకర్, బెల్లం శ్రీధర్,బెల్లం విజయ్, గోవింద్ బిక్షం, గుండమల్ల నరేష్, ఊడుగు ఉపేందర్. ఖాదర్ బాబు,దండ్యాల లచ్చయ్య చప్పరపల్లి రమేష్ అడ్వకేట్ బానోత్ వీర కుమార్ దొడ్డి సాంబయ్య కొప్పుల రాంరెడ్డ, షేక్ కరీం, గోళ్ళ లింగయ్య. రామసహాయం చిన్న వేంకట రెడ్డి. అజ్మీర బాలాజీ.నల్లబెల్లి లింగన్న . బాణోత్ అనిల్ కుమార్ ఊడుగు ఉపేందర్. సుధాకర్.నాగరాజు. షేక్.నజీర్. చిర్ర హరీష్, గద్దల రామకృష్ణ, గోవింద వీరభద్రం. వివిధ గ్రామాల నుండి నేటి శ్రీనివాస్ రెడ్డి అభిమానులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జయహో పొంగులేటి నినాదాలతో హోరెత్తిన పొంగులేటి అభిమానులు....

**-కూసుమంచి లో ఘనంగా మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి జన్మదిన వేడుకలు**

**-జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎంపీ రామ సహాయం రఘునందన్ రెడ్డి , క్యాంపు కార్యాల ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి...**



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**
మండల కేంద్రం లో రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణం ,సమాచార శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామంలో భారీ బైక్ ర్యాలీ చేశారు.అనంతరం మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు,శ్రీనన్న అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్ ను కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.

అనంతరం పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపీ రఘునందన్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నాం న్నారు.పాలేరు ప్రజల ఈ కార్యక్రమ ంలోపెద్ద కొడుకుగా ఉండి వారి కష్టాలను తీరుస్తున్నారని ఆయన తెలిపారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలను తీరుస్తున్న గొప్ప నాయకుడని ఆయన కొనియాడారు.....

## సింగరేణి(కారేపల్లి)లో ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు..

**-సింగరేణి గ్రామంలో అన్నదానం నిర్వహించిన కాంగ్రెస్ అభిమానులు**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి అక్టోబర్28)తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు(కారేపల్లి) సింగరేణి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు ఆధ్వర్యంలో సింగరేణి బస్టాండ్ సెంటర్‌లో కేక్ కట్ చేశారు.ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్ పంపిణిచేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.అన్నదానాన్ని ఇమ్మడి తిరుపతిరావు ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ. .కల్మషంలేని సేవా భావం గల మంత్రి పొంగులేటి ఆయురారోగ్యాలతో వర్ధిలాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో ముఖ్యశాఖలను తనద్కెన శ్కెలీలో నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ఆపదలో ఉన్న ప్రజలకు అక్కున చేర్చుకునే మహెూన్నతమైన వ్యక్తి అని కొనియాడారు.ఈకార్యక్రమంలో మాజీ వైస్ఎంపీపీ ఇమ్మడి రమాదేవి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పగడాల మంజుల, మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, నాయకులు డాక్టర్ పర్సా పట్టాబిరామారావు, బానోత్ రాంమ్మూర్తి, మల్లెల నాగేశ్వరరావు, గుగులోత్ శ్రీను,మేదరి వీరప్రతాఫ్,పొలగాని శ్రీనివాస్, ఎండీ.యాకూబ్అలీ, ఆలోత్ ఈశ్వరినందరాజ్, పప్పుల నిర్మల,ఈసాల చాయాదేవి,సట్టు వీరభద్రం,వాంకుడోత్ గోపాల్,దేగల ఉపేందర్, చాగంటి వెంకటేశ్వర్లు, బానోత్ రూప్లా,తొగరు శ్రీను పాల్గొన్నారు.

## సింగరేణిలో ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు

**- ఐఎన్టియుసి బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతి కుమార్.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
స్థానిక సింగరేణి జే.వి.ఆర్ ఓసి , జే.వి.ఆర్ సి.హెచ్.పి , కిష్టారం ఓసి , మైన్ లలో ఐ.ఎన్.టి.యు.సి ఫిట్ సెక్రటరీలు రామారావు , బాలాజీ , నాగేశ్వరరావు ల ఆధ్వర్యంలో బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతికుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ , గృహ నిర్మాణ , సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగస్తుల అందరితో కలిసి కేక్ కటింగ్ చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఇటీవల జరిగినటువంటి సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనుబంధ యూనియన్ ఐ.ఎన్.టి.యు.సి కొత్తగూడెం రీజియన్ లో ఇల్లందు , కొత్తగూడెం , మణుగూరు , కార్పొరేట్ ల గెలుపుకు కృషి చేశారని తెలియజేస్తూ వారికి యూనియన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రజాసేవలో అలుపెరుగని నాయకుడు , పేదల పాలిట పెన్నిధి , జన హృదయ నేత ఎవరికి ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ స్పందించే నాయకుడు , అన్న అంటే నేనున్నానని భరోసా ఇచ్చే నాయకుడు అని కొనియాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎవరి కుటుంబంలో శుభకార్యం , ఇతర ముఖ్య కార్యక్రమాలు జరిగిన కుటుంబ పెద్దగా ప్రతీ కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులతో మమేకమై ఉంటారని తెలిపారు. అలాగే సింగరేణి కార్మికుల కష్టం గురించి తెలిసినటువంటి నాయకుడు అని కొనియాడారు. కాంగ్రెస్ ప్రజా పరిపాలనలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి , రాష్ట్ర మంత్రివర్యులు బట్టి విక్రమార్క , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , తుమ్మల నాగేశ్వరరావు , మట్ట రాగమై దయానంద్ , రాష్ట్ర నాయకులు మట్ట దయానంద్ మరియు కోల్ బెల్ట్ ఎం.ఎల్.ఏ లు మరియు ప్రజా ప్రతినిధుల సహాయ సహకారాలతో సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే దిశగా ఐ.ఎన్.టి.యు.సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో సాధిస్తామని తెలియజేస్తూ ఐ.ఎన్.టి.యు.సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో సింగరేణి సంస్థ పరిరక్షణ , ఉద్యోగుల సంక్షేమం , సంరక్షణ , ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలను కాపాడే దిశగా , నూతన హక్కుల సాధన విషయంలో ఎల్లప్పుడు ఐ.ఎన్.టియు.సి యూనియన్ కార్మికుల పక్షానే ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఐ.ఎన్.టి.యు.సి వివిధ కమిటీ నాయకులు , కార్యకర్తలు , ఉద్యోగులు , డి.ఎల్.ఆర్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# రేమిడిచర్ల గ్రామంలో నూతన విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణానికి శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా స్థిరంగా ఉండేలా రైతులకు, పరిశ్రమలకు నిరంతరం విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.మండల పరిధిలోని రేమిడిచర్ల గ్రామంలో 33/11 కేవీ నూతన విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణానికి మంగళవారం డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి,విద్యుత్ అధికారులు, వివిధ శాఖల అధికారులు,నాయకులతో కలిసి శంకుస్థా పన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నిరంతరంగా విద్యుత్తు సరఫరా ఉండేలా, రైతులకు నిరంతర విద్యుత్తు అందించేందుకు, పరిశ్రమలకు సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ రంగం అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.ఈ ఉపకేంద్రం నిర్మాణం పూర్తయిన తరువాత పరిసర గ్రామాలకు నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా లభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల్ నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళల సంస్థ చైర్మన్ సత్యనారాయణ,ఇనుగుర్తి శ్రీనివాసాచారి, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, డిసిసిబి డైరెక్టర్ ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి.సుధాకర్ రెడ్డి, మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, డివిజన్ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాసరావు,జి వెంకటేశ్వర్లు,జే బద్రు పవార్,ప్రాజెక్ట్ డైరెక్టర్ వి మోహన్ రావు,డిఇ సాంబశివరావు, ఏడిఏ అనురాధ, ఆర్ అండ్ బి ఈఈ తానేశ్వర్, ఎంపీడీవో పి సురేందర్,ఎంపీఓ శ్రీలక్ష్మి,ఆర్ఐ లు రవికు మార్,జగదీష్,ఏ సి డి పి ఓ కృష్ణ నాయకులు బొగ్గుల గోవర్ధన్ రెడ్డి, అనుమెలు. వెంకటకృష్ణా రావు, ఆత్మ కమిటీ డైరెక్టర్ కంచర్ల వెంకట నరసయ్య, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు తల్లపురెడ్డి నాగిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు గంటా తిరుపతమ్మ, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్లు యన్నం.పిచ్చిరెడ్డి, జి. బాబురావు, సొసైటీ చైర్మన్ ముల్పూరి శ్రీనివాసరావు,మండల బీసీ సెల్ అధ్యక్షుడు పాండురంగారావు,మండల సీనియర్ నాయకులు షేక్ ఇస్మాయిల్ ,కడియం శ్రీనివాసరావు, లక్ష్మణరావు, వేమిరెడ్డి. శ్రీనివాస్ రెడ్డి, శీలం. వెంకటరా మిరెడ్డి,జానకి.శివయ్య,పసుపులేటి వెంకట నారాయణ, చెన్నకేశవరావు, మాజీ ప్రజా ప్రతినిధులు,వివిధ గ్రామాల అధ్యక్ష,కార్యదర్శులు, ఇంది రమ్మ కమిటీ సభ్యులు, భట్టి అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు పట్ల అప్రమతంగా ఉండాలి

### -వర్షాల నేపథ్యంలో విద్యార్థుల పై ప్రత్యేక దృష్టి సారించాలి

### -ఎంపీడీఓ యం.యర్రయ్య




**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

సీజనల్ వ్యాధులు పట్ల అప్రమతంగా ఉండాలని నేలకొండపల్లి ఎంపీడీఓ.యం.యర్రయ్య సూచించారు.మండలం లోని రాజేశ్వర పురం ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడీ కేంద్రం.భవిత కేంద్రాలను మంగళవారం సందర్శించారు.రికార్డులను పరిశీలించారు. ఉపాధ్యా యులకు,అంగన్వాడీ టీచర్ల కు పలు సూచనలు,సలహాలు అందిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....వర్షాల నేపథ్యంలో విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.సీజనల్ వ్యాధులు రాకుండా పంచాయతీ అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.పారిశుద్ధ్యం పట్ల ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే గర్భిణీలకు,బాలింతలకు, చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పౌష్టికాహారమును అందించాలని ఆదేశిం చారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సిహెచ్. శివ,పంచాయతీ కార్యదర్శి,పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొంగిలేటి జన్మదిన వేడుకలు

### - పొంగిలేటి జన్మదినం సందర్భంగా అయ్యప్పలకు అన్నదానం

**కల్లూరు అక్టోబర్ 28(సూర్య న్యూస్)**



తెలంగాణ రాష్ట్ర సమాచార, గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగా కల్లూరు మున్సిపాలిటీ లో అయ్యప్ప స్వాములకు మండల కాంగ్రెస్ నాయకులు పొంగిలేటి ,మువ్వ అనుచరులు కాటేపల్లి కిరణ్ కుమార్, మట్టూరు జనార్దన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీటీసీ సభ్యులు అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి అయ్యప్ప స్వాములకు భిక్ష అందించారు. పొంగులేటి జన్మదినం పురస్కరించుకొని గత ఐదు సంవత్సరాల నుండి పొంగులేటి జన్మదినం సందర్భంగా అయ్యప్ప దీక్ష స్వాములకు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కాటేపల్లి కిరణ్, మట్టూరు జనార్దన్ తెలిపారు. పొంగులేటి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అందించాలని అయ్యప్ప స్వామిని కోరారు.అనంతరం కల్లూరు మెయిన్ రోడ్డు ఆటో నగర్ లో ఇలియాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి బాణసంచి కాల్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత అయ్యప్ప భక్తబృందం,యువకులు పొంగులేటి అభిమానులు తరితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు

### -వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేస్తున్న దయాకర్ రెడ్డి



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. మార్కెట్ యార్డ్ నుంచి మండల కేంద్రంలో ప్రధాన సెంటర్లో ర్యాలీ చేపట్టారు. అనంతరం పొట్టి శ్రీరాములు సెంటర్లో కేక్ కట్ చేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమం చేశారు.మండల కేంద్రంలోని వివిధ గ్రామాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొరట్లగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి పొంగులేటి జన్మదిన వేడుక సందర్భంగా కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో మంత్రి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి తంబూరు దయాకర్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు నాయకులు శాఖమూరి రమేష్,కోడలి గోవిందరావు నెల్లూరి భద్రయ్య ,బొడ్డు బొందయ్య,జెర్రిపోతుల అంజని,జెర్రిపోతుల సత్యనారాయణ, బచ్చలకూరి నాగరాజు, దీరావత్ రాధాకృష్ణమూర్తి, గోబ్రియా,కడియాల నరేష్,గుండా బ్రహ్మం,మైస శంకర్,సుభద్ర ,ఎడవల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వేమిరెడ్డి.నారాయణరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన భట్టి విక్రమార్క

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



మండల పరిధిలోని అయ్యవారి గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయ కుడు వేమిరెడ్డి వెంక ట నారాయణ రెడ్డి మృతి చెందారు. డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఎర్రుపాలెం మండల పర్యటనలో భాగంగా మంగళవారం వెంకట నారాయణ రెడ్డి ఇంటికి వెళ్లి భార్య మాజీ సర్పంచ్ వేమిరెడ్డి చిలకమ్మ ను వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి ప్రకటించి వెంకట నారాయణ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుమోలు కృష్ణారావు, నాగిరెడ్డి, వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నర్సిరెడ్డి,రాజీవ్ గాంధీ, దేవరకొండ శ్రీను,మండల నాయకులు,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి శీనన్న జన్మదిన సంబరాలు

### - పాల్గొన్న వందలాది కాంగ్రెస్ కార్యకర్తలు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను పెనుబల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, కీసర శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో ఆర్కే ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మధ్య భారీ కేక్ ని కత్తిరించి మంత్రి శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.



పెనుబల్లి మండలంలోని గ్రామ కమిటీ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కిసాన్ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు భారీగా చేరుకుని పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం పెనుబల్లి ప్రభుత్వాసుపత్రిలోని పేషెంట్లకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయ కులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## -ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య

**కామేపల్లిసూర్య మేజర్ న్యూస్.**

తెలంగాణ రాష్ట్రంలో ప్రజా అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. మంగళవారం ఆయన మండలంలో పలు గ్రామాలలో జరిగిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండలంలోని పొన్నెకల్లు గ్రామంలో పేదలకు నిర్మిస్తున్న ఇందిరమ్మ గృహ సముదాయాన్ని పరిశీలించారు. బర్ల గూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు.తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా ప్రజలకు ఇచ్చిన అన్ని వాగ్దానాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రం గత పాలకులు చేసిన తప్పిదాల వల్ల అప్పుల ఊబిలో కూరుకుపోయిందని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను తమ ప్రభుత్వం గాడిలో పెట్టడానికి ప్రయత్నిస్తుందని వెల్లడించారు. అందరూ రాజకీయాలకు అతీతంగా పార్టీలకతీతంగా తమ ప్రభుత్వానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అంతకు ముందు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకొని భారీ కేకును డిసిసిబి డైరెక్టర్ మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో కట్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, డిసిసిబి



డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, కొండాయి గూడెం సొసైటీ చైర్మన్ డి హనుమంతరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, తహసిల్దార్ సుధాకర్ ఎంపీడీవో రవీందర్, సిడిపిఓ దయామణి ఎస్సై శ్రీకాంత్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు కృష్ణకుమారి, లలితమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# తాతయ్య ఆశయ సాధనకు కృషి చేస్తా

## -మనవడు రత్న తారక్

**కల్లూరు సూర్య న్యూస్ అక్టోబర్ 28 :**









ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ పోలీస్ ప్రెస్ అండ్ మీడియా ఆల్ ఇండియా హెడ్ అండ్ ఆథరైజ్డ్ పర్సన్ ఆఫ్ ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ డా"రత్న తారక్ ఇటీవల తన తాతయ్య కీర్తిశేషులు కటుకూరి వెంకటరత్నం మాస్టారు జ్ఞాపకార్థం సందర్భంగా కల్లూరు మండల పరిధి చెన్నూరు గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన ప్యాడులు పెన్నులు వితరణ చేసి వారి తాత మీద ఉన్న ప్రేమను చాటుకున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రత్న తారక్ ఇదే చెన్నూరు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు చదువుకుని తన పదవ తరగతి పూర్తి చేసినట్లుగా తెలియజేశారు ఈ గ్రామంలో ఈ పాఠశాల నందు చదువుకోవటం తన అదృష్టమని ఆ రోజుల్లో ఉన్న ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను తన చిన్ననాటి జ్ఞాపకాలను మరొకసారి గుర్తు చేసుకున్నారు వారి తాత నాయనమ్మలు ఇద్దరు హెడ్మాస్టర్లని తాత నందిగామ వద్ద ఉన్న చందర్లపాడు సమీపంలో గల బొబ్బిళ్ళపాడులో పనిచేస్తూ విరామం లేకుండా చదువుకునే పిల్లల కోసం లేమిలో ఉన్న విద్యార్థులకు వారి జీతంలో నుండి డబ్బులు వెచ్చించి ఎంతోమందిని చదివించి పరీక్ష ఫీజులు కట్టి అవసరం మేరకు నిత్య అవసరాలు కూడా ఏర్పాటు చేసి వారి యొక్క మానవత హృదయాన్ని చాటుకున్నారని తెలియజేశారు వారు కాలం చేసి తొమ్మిది సంవత్సరాలు అవుతున్న తాతయ్య వారితోనే ఉన్నట్టుగా అనిపిస్తుంది అంటూ కన్నీరు మున్నీరయ్యారు ఈరోజు పదిమందిలో ఒక మంచి భాష మాట్లాడగలుగుతున్నాను అంటే కేవలం మా తాత ద్వారా నేర్చుకున్న నైతిక విలువలు భాషా పద్ధతి అని తెలియజేసి వారికి నివాళులు అర్పించారు.అందులో భాగంగా ప్రధానోపాధ్యాయురాలు వి ఝాన్సీ రాణి రాజన్నకు ఘనస్వాగతం పలికి స్టేజి మీదకు ఆహ్వానించి విద్యార్థుల పట్ల డా " రత్న తారక్ కలిగియున్న మంచి మనసును బట్టి ఇటువంటి కార్యక్రమాలను మరెన్నో తన జీవితంలో చేసి విద్యార్థులకు చేయూతనివ్వాలని మర్యాదపూర్వకంగా తెలియజేశారు అందులో భాగంగా ఆ స్కూలు నందు వారు ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు చెన్నూరు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు పిల్లల ఆరోగ్య రీత్యా ఒక మినరల్ వాటర్ ప్లాంట్ ఉంటే బాగుంటుందని ఈ గ్రామస్తులు ఆలోచిస్తే ఖచ్చితంగా పాఠశాలకు ఆ సదుపాయము కలుగుతుందని రత్న తారక్ కు తెలియజేశారు తదుపరి తమ జీవితాలను పాఠశాలకు అంకితం చేసి వారు చేస్తున్న కృషికి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు రత్న తారక్ నమస్కరించి, ప్రధానోపాధ్యాయురాలు వి. ఝాన్సీరాణి కి రత్న తారక్ దంపతులిద్దరూ శాలువాతో సత్కరించి వారి గౌరవాన్ని చాటుకున్నారుఈ కార్యక్రమములో కల్లూరు మండలం పోలీస్ డిపార్ట్మెంట్ మహిళ ఎస్సై హరిత చేతుల మీదుగా వస్తువులు అందించుటకు రత్న తారక్ ఆహ్వానించారని విషయాన్ని హుటాహుటిన తెలియజేయడం ద్వారా కొన్ని అత్యవసర కేసుల పరిష్కారంలో ఉండి వారు రాలేకపోయారని తెలియజేసి రత్న తారక్ తన సతీమణి ఎస్తేరు స్వయంగా వారి చేతుల మీదుగా పిల్లలకు ఒక్కొక్కరికి వారు తీసుకువచ్చిన ప్యాడ్లు పెన్నులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు, ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,ఉపాధ్యాయనీలు పాల్గొన్నారు.

# సిపిఐ100 సంవత్సరాలు

## చరిత్ర నేటితరాలకు స్ఫూర్తి...దొండపాటి



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..**

కార్మిక కర్షక నిరుపేద ప్రజల సమస్యల పరిష్కారం కొరకు సిపిఐ పార్టీ100 సంవత్సరాల సుదీర్ఘ పోరాటాలు చేసి ఎందరికో భరోసాగా నిలిచిందని,ఆ చరిత్ర నేటి తరాలకు ఆదర్శంగా నిలస్తాయని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు దొండపాటి రమేష్ ,జిల్లా నాయకులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మంగళవారం చిన్న గోపతి గ్రామంలో సిపిఐ వంద సంవత్సరాల ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరుతూ ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం సమా సమాజ స్థాపనం కోసం సాగిన పోరాటాల ఫలితంగా లక్షలాది ఎకరాల భూమి నిరుపేద ప్రజలకు అందించిన ఘనత సిపిఐదని వారు తెలిపారు. వ్యవసాయమే జీవనాధారంగా జీవిస్తున్న రైతులను ఇబ్బందులకు గురి చేసేందుకు పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్రంలో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం సవితి తల్లి ప్రేమను వలబోస్తున్నారని వారు ఆరోపించారు.నేడు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు.డిసెంబర్ 26న ఖమ్మం లో జరిగే సిపిఐ 100 సంవత్సరాల వసంతాల బహిరంగ సభను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాన్ని కి హాజరై జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు గొడ్డుగర్ల శ్రీనివాసరావు మాజీ ఉపసర్పంచ్ దేరంగుల లక్ష్మయ్య పంది నాగేశ్వరరావు ఆలూరి భద్రయ్య పగడాల నరసింహ,శ్రీను,నాగులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 30న బంద్ ను జయప్రదం చేయండి...

## ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పోనుకుల సుధాకర్

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**




ఖమ్మం రూరల్ఆరేళ్ళ నుంచి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్,ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని కోరుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 30న నిర్వహిస్తున్న బంద్ ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పోనుకుల సుధాకర్ అన్నారు.మండలంలోని పెద్దతండా వద్ద గల ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో బంద్ ను జయప్రదం చేయాలని కోరుతూ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.గోపాల్ కు నోటీసు అందజేశారు.ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ.... కళాశాలలకు 1200 కోట్ల రూపాయల పెండింగులు బకాయిలు ఉన్నాయని దీంతో కళాశాల యాజమాన్యాలు ఇబ్బందులు పడుతూ విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నాయని తెలిపారు.ప్రభుత్వం వెంటనే బకాయిలు విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.డిగ్రీ, పీజీ,ఇంజనీరింగ్, ప్రొఫెషనల్,ప్రభుత్వ యూనివర్సిటీ కళాశాలల యాజమాన్యాలు, విద్యార్థులు ఈ బంద్ లో పాల్గొంటారని తెలిపారు.జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని సంఘాలు రాజకీయాలకు అతీతంగా ఈ బంద్ కు సంపూర్ణ మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం డివిజన్ కార్యదర్శి గాదె వరుణ్ కుమార్,ఎస్ఎఫ్ఐ నాయకులు శీలం ఉమేష్,నవీన్,హరీష్,సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సర్కిల్ ఇన్స్పెక్టర్ కలిసిన ఆదివాసీ సంఘాల నాయకులు..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి అక్టోబర్27)మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎన్.సాగర్ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన శుభాకాంక్షలు తెలియపర్చిన ఆదివాసీ మండల నాయకులు ఈ సందర్భంగా మండలంలో శాంతి భద్రతా వ్యవస్థ,ప్రజా సేవలు పోలీస్ విభాగం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ జరిగింది.సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రజా సేవలో పోలీసులు పోషిస్తున్న కీలక పాత్రను వివరించగా,భవిష్యత్తులో మరింత సమన్వయంతో పనిచేయాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు యర్రబోడు మాజీ సర్పంచ్ కుర్సం సత్యనారాయణ సీనియర్ నాయకులు కారపాటి సీతారాములు పొలంపల్లి మాజీ ఉప సర్పంచ్ ముక్తి కోటేశ్వరరావు సోది కోటేశ్వరరావు,మాజీ ఉప చర్పంచ్ పులసం భద్రం పొడుగు హరీష తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం టూ డోర్నకల్ రోడ్డు వెంటనే పూర్తి చేయాలి...సీపీఎం

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**

ఖమ్మం రూరల్ ఖమ్మం నుంచి కామంచికల్ మీదుగా డోర్నకల్ వెళ్లే రహదారిని వెంటనే పూర్తి చేయాలని కోరుతూ సీపీఎం ఖమ్మం రూరల్,అర్బన్ మండల కమిటీల ఆధ్వర్యంలో మంగళవారం దానవాయిగూడెం రైల్వే బ్రిడ్జి సమీపంలో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా సీపీఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి,జిల్లా నాయకులు బందారు రమేష్, మెరుగు సత్యనారాయణ మాట్లాడారు.ఖమ్మం నుంచి డోర్నకల్ మీదుగా నిత్యం వేల వాహనాలు ప్రయాణిస్తుంటాయని రోడ్డు సరిగా లేకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రోడ్డు సరిగా లేకపోవడంతో గత నాలుగు సంవత్సరాలుగా అనేకమంది ప్రమాదాలకు గురై మృత్యువాత పడటం,అనేక మంది వికలాంగులు కావడం జరిగిందని తెలిపారు. ప్రజలు అవస్థలు పడుతున్న అధికారులకు ,ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని విమర్శించారు.ఖమ్మం, పాలేరు,డోర్నకల్ మూడు నియోజకవర్గాలకు సరిహద్దుగా ఉన్నా ఈ రహదారిని వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలో




ముగ్గురు మంత్రులు ఉన్న ఉపయోగం శూన్యం అన్నారు.రోడ్డును త్వరగా భర్తీ చేయకపోతే సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళనలో పోరాటాలు నిర్వహించి,మంత్రుల కార్యాలయాలు ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం పాలేరు డివిజన్ నాయకులు ప్రతాపనేని వెంకటేశ్వర్లు,మండల నాయకులు చెరుకూరి రామకృష్ణ, తిరుపతయ్య,మామిండ్ల మధుసూదన్ రెడ్డి, ఖమ్మం త్రీ టౌన్ నాయకులు మద్దెల పుల్లారావు, జంగాల వెంకటస్వామి,నాగన్న, వెంకటస్వామి,చిరంజీవి పాల్గొన్నారు.

## వైరా పాస్టర్స్-ఇవాంజలిస్ట్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

### -అధ్యక్షుడిగా పాస్టర్ బందుల స్టీవెన్ ప్రేమ్ సన్



**వైరా సూర్య ఆర్సి:-**

వైరా పాస్టర్స్-ఇవాంజ లిస్ట్స్ అసోసియేషన్ నూతన కమిటీని మంగళవారం స్థానిక షారోను ప్రార్థన మందిరంలో అసోసియేషన్ పెద్దలు పాస్టర్లు యెహోషువ ,సుధాకర్ ,కోర్నె లి ల ఆధ్వర్యంలో ఎన్నుకున్నట్లు తెలిపారు.అసోసియేషన్ అధ్యక్షుడిగా పాస్టర్ బందుల స్టీవెన్ ప్రేమ్ సన్,కార్యదర్శిగా పాస్టర్ సిహెచ్ యెహెజ్కేల్,ఉపాధ్యక్షుడిగా పాస్టర్ టి.శాంసన్,కోశాధికారిగా పాస్టర్ కోటా ఇశ్రాయేల్,సహాయ కార్యదర్శిగా జి.శ్యామ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

### - ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్

### -కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**కల్లూరు అక్టోబర్28(సూర్య న్యూస్):**



ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ అన్నారు .కల్లూరు టిటిడి కళ్యాణ మండపంలో మంగళవారం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ అండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పేదింటి ఆడపడుచులకు అండగా కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ ఉన్నదని ఈ అవకాశాన్ని అర్హులైన అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు .కల్లూరు మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించి 49 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి షాదీముబారక్ సంబంధించి 49,05,684రూపాయలు విలువ గల చెక్కులను లబ్ధిదారులకు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తో కలిసి అందజేశారు. అనంతరం పుల్లయ్య బంజర శివాలయం వద్ద ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. మొంథ తుఫాన్ ప్రభావం ఉండటంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పులి సాంబశివుడు, ఎంపీడీవో చంద్రశేఖర్, కల్లూరు ఏఎంసీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి,ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు, మాజీ ఎంపీటీసీ అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, కల్లూరు పట్టణ,మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులు రైతులు తదితరులు పాల్గొన్నారు..

## స్వగ్రామం చేగొమ్మలో పర్యటించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

### - గ్రామస్తుల యోగ క్షేమాలు తెలుసుకుని.. పాఠశాల భవనం పరిశీలన

### - సాదర స్వాగతం పలికిన.. సొంతూరు ప్రజలు

### -అండగా ఉంటానని అభయమిచ్చిన రామ సహాయం



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి మంగళవారం నాడు తన స్వగ్రామమైన చేగొమ్మకు వెళ్లి.. గ్రామ పెద్దలు, వృద్ధులను పలకరించి..ఊరి ప్రజల యోగక్షేమాలు తెలుసుకుని.. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి నేనున్నానంటూ భరోసా నింపారు. సొంతూరి పర్యటనకు వచ్చిన ఎంపీకి గ్రామస్తులు సాదర స్వాగతం పలికారు. " పెద్దాయన ఎలా ఉన్నావ్..? ఆరోగ్యం బాగుంటుందా..?" అంటూ పెద్దలతో మాట్లాడి, అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. తొలుత కాంగ్రెస్ నాయకులు బొలికొండ శ్రీను తండ్రి బొలికొండ వెంకన్న ఇటీవల చనిపోగా.. వారి నివాసానికి వెళ్లి వెంకన్న చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ప్రభుత్వ పాఠశాలకు ఇచ్చిన తమ భవనం పరిశీలనచేగొమ్మ గ్రామంలో.. దశాబ్దాల కిందట ప్రభుత్వ పాఠశాలకు కేటాయించిన స్వగృహాన్ని ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పరిశీలించారు. తరగతి గదులను, నిరుపయోగంగా ఉన్న పై అంతస్తును పరిశీలించి.. అవసరమైన మరమ్మతులు చేయిస్తానని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో.. కాంగ్రెస్ సీనియర్ నాయకులు కిషన్ రావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, చేగమ్మ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ రాధాకృష్ణ తోపాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో నాయకులు కొండపర్తి సురేష్, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వరిపొలాలను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారిణి రామడుగు వాణి

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

మండలంలోని పెరిక సింగారం గ్రామంలో వరి పొలాలను మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న రెండు మూడు రోజులు భారీ వర్షాలు



కురిసే అవకాశం ఉన్నందున రైతులెవరు పంట కోతలు చేపట్టరాదని , పిడుగులు కూడా పడే అవకాశం ఉన్నందున చెట్ల కింద ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండరాదని సూచించారు.వరి కోతలు మొదలవుతున్నందున కోతల విషయంలో జాగ్రత్తలు పాటించాలని, త్వరలో ప్రారంభం కానున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి నవీన్ మరియు రైతులు పాల్గొన్నారు.

## వైరా కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత శిబిరం

**వైరా సూర్య ఆర్సి:**



అడసర్లపాడు గ్రామంలో సత్తుపల్లి లయన్స్ క్లబ్, లయన్స్ ఐ హాస్పిటల్, వైరాఆధ్వర్యంలో మంగళ వారం ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 250మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 50మందికి కంటి ఆపరేషన్స్ గుర్తించారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ సర్వీస్ కోఆర్డినేటర్గం డ్రసోమిరెడ్డిమాట్లాడుతూపేద ప్రజలకు లయన్స్ కంటి ఆసుపత్రి చేస్తున్న సేవలను అభినందించారు. లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ఐ హాస్పిటల్ చైర్మన్, ఐ హాస్పిటల్ నిర్వాహకులు లయన్ శ్యాంబాబు ఉండ్రు, డాక్టర్ రవిచంద్ర, కంటి ఆసుపత్రిసిబ్బందినిఅభినందించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ సర్వీస్ కోఆర్డినేటర్ గండ్ర సోమిరెడ్డి, క్యాంప్ చైర్మన్ కాసర చంద్రశేఖర్ రెడ్డి, క్యాంపు చైర్మన్ లయన్ పెనుగొండ రమేష్, సత్తుపల్లి లైన్స్ క్లబ్ అధ్యక్షులు గోగడ రవి, సెక్రెటరీ ఎన్.వి.రమణ, ట్రెజరర్ చల్లగుండ్ల అప్పారావు, లయన్స్ క్లబ్ సభ్యులు కంటి వృద్ధులు పాల్గొన్నారు.

## వైరా టీజేపీసీ అధ్యక్షుడు షేక్ పాషా బిజెపిలో చేరిక

### -కండువా కప్పి పార్టీలో ఆహ్వానించిన బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు





**వైరా సూర్య ఆర్ సి:-**

వైరా కు చెందిన తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు షేక్ పాషా బిజెపి తీర్థం తీసుకున్నారు సోమవారం వైరా పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఖమ్మం జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు కండవాకప్పి పాషాను పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా బిజెపిజిల్లా అధ్యక్షులు కోటేశ్వరావు మాట్లాడుతూ వైరా కు చెందిన పట్టణ ప్రముఖులు మాజీ వార్డ్ మెంబర్ షేక్ పాషా రాజకీయ కుటుంబం నుంచి వచ్చినవాడని మూడు దశాబ్దాల కాలంగా రాజకీయాల్లో షేక్ బాబు కుటుంబం రాజకీయాలు ఉంటూ వచ్చిందని ఆస్ఫూర్తితోనే పాష రాజకీయాల్లోకి వచ్చి రాజకీయంగా సామాజికపరంగా ఎంతో మంచి పేరు తెచ్చుకున్నారని తెలంగాణ ఉద్యమంలో జేఏసీగా పాషాపాత్ర మరువలేనిదని అన్నారు అనంతరం షేక్ పాషామాట్లాడుతూ బిజెపి లో అంకితభావంతో పని చేస్తానని వైరా మండలంలో పార్టీ ప్రతిష్టకు కృషి చేస్తానని అంకితభావంతో పట్టుదలతో క్రమశిక్షణతో పార్టీలో కొనసాగుతానని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి తొండిపు సైదేశ్వర రావు కిసాన్ జిల్లా నాయకులు చింతనిపు రామారావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కార్పొరేషన్ ఆఫీస్ వద్ద ధర్నా... వై విక్రమ్

## -ప్రజా సమస్యలకై జరిగే ధర్నా జయప్రదం చేయండి - వై విక్రమ్

ఖమ్మం (సూర్య బ్యూరో):




ఖమ్మం నగరంలో పెండింగ్లో ఉన్న ప్రజా సమస్యలపై ఈనెల 29 బుధవారం ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్నట్లు %జాపీ% ఖమ్మం డివిజన్ సెక్రటరీ వై విక్రమ్ తెలిపారు. మంగళవారం పార్టీ టూ టౌన్ మండల కమిటీ సమావేశం సుందరయ్య భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా వై విక్రమ్ మాట్లాడుతూ ఖమ్మం నగరంలో గత కొన్ని సంవత్సరాలుగా అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వడం లేదు అని, కాంగ్రెస్ గవర్నమెంట్ ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇంటి పథకం కూడా నత్తనడకన సాగుతోంది అని ఆరోపించారు. అర్హులైన వారికి కొత్తగా పెన్షన్లు ఇవ్వడం లేదు అని కార్పొరేషన్ కార్యాలయం చుట్టూ పేదలు తిరిగి తిరిగి చెప్పులు అరిగిపోతున్నాయి అని విమర్శించారు. రెండు వేల పెన్షన్ పెంచుతాం అని చెప్పిన హామీ ఏమైంది అని ప్రశ్నించారు. నూతన రేషన్ కార్డులు ఇస్తామని హడావిడి చేసి అసలైన అర్హులకు రేషన్ కార్డులు అందలేదు అని పేర్కొన్నారు. నగరంలో ప్రధానమైన రహదారులు విస్తరణ చేయాలని కొద్దికాలం ఆందోళన చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు అని ఆరోపించారు. కొన్ని రహదారులు విస్తరణ పేరుతో సగం, సగం చేసి వదిలేశారు అని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేషన్ విలీనమైన గ్రామాల్లో అభివృద్ధికి నిధులు కేటాయించాలి అని డిమాండ్ చేశారు. %జఙ% రోడ్లు, డ్రైనేజీ, వీధిలైట్లు తదితర మౌలిక సదుపాయాలు చాలా డివిజన్ల లో పెండింగ్లో ఉన్నాయి అని తెలిపారు. మరోవైపు కుక్కల, కోతులు బెడద తీవ్రంగా వుంది అని గుర్తు చేశారు. నగరంలో ప్రైమరీ హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేయాలని, ఖమ్మం త్రీ టౌన్ లో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. దానవాయిగూడెం డంపింగ్ యార్డ్ శాశ్వత పరిష్కారం కోసం పాలకవర్గం వద్ద ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు అని ఆరోపించారు. వైరా రోడ్ లో పాదచారులు కోసం మినీ ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బైపాస్ రోడ్ %చీ=% సర్కిల్ వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించాలి అని డిమాండ్ చేశారు. నగరంలో ఉన్న పలు ప్రజా సమస్యలపై బుధవారం జరగబోయే ధర్నాలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్ నాయకులు జె వెంకన్న బాబు, చిన్న హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోళ్లలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి..

**- మధిర వ్యవసాయ సంచారకులు ఎస్.విజయ్ చంద్ర**

మధిర, సూర్య మేజర్ న్యూస్



నాణ్యత ప్రమాణాలు పాటించి సీసీఐ కొనుగోలు కేంద్రానికి రైతులు పత్తిని తీసుకవెళ్లి గిట్టుబాటు ధర పొందాలని మధిర వ్యవసాయ సంచారకులు ఎస్.విజయ్ చంద్ర అన్నారు.సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు జరుగుతున్న విషయం రైతులకు విదితమే.

అన్న ఆయన సీసీఐ కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని కొనుగోలు కేంద్రానికి పత్తి తీసుకొని వస్తున్న రైతులు తప్పనిసరిగా కప్పాస్ -కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకొని రావాలని కోరారు. రైతులు 8 నుండి 12 శాతం తేమ ఉన్నపత్తిని మాత్రమే సీసీఐ కేంద్రానికి తీసుకొని రావాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం అధిక వర్షాలు కురిసే పరిస్థితులు నెలకొన్నందున రైతు సోదరులందరూ కూడా పత్తిని ఆరబెట్టుకొని నాణ్యత ప్రమాణాలు పాటించి అధిక మద్దతు ధర పొందాలని రైతు సోదరులకు తెలియజేశారు.

మధిర డివిజన్ పరిధిలోని అన్ని గ్రామాలలో వ్యవసాయ శాఖ ద్వారా పంట నమోదు చేయబడిన రైతుల వివరాలను గ్రామపంచాయతీ ఆఫీసుల్లో పొందుపరచడం జరిగిందని వాటిల్లో ఏమైనా ఫోన్ నెంబర్ తేడాలు రైతులు గమనించిన ఎడల సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి ని కలిసి సరి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే.సాయి దీక్షిత్ పాల్గొన్నారు..

# భూక్యా సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోనీ వరంగల్ క్రాస్ రోడ్ నందు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి తుంబూరి దయాకర్ రెడ్డి మరియు మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు కేక్ కట్ చేసి టపాసులు కాల్చి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.వారు మాట్లాడు తూ మంత్రి ఇటువంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకో వాలని, నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో కల కాలం వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు అంబటి. సుబ్బారావు, సీతారాములు, పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్లు ఎన్ పి చారి, కొంపల్లి. మహేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కర్లపూడి. బద్రకాళి,మారేమ్మా తల్లి గుడి డైరెక్టర్



చీకటి. శ్రీను, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు యాకోబ్,సంగయ్య, వెంపటి. వెంకన్న, వడ్లకొండ భుజంగరావు, సురేష్ రెడ్డి, రమేష్,కిరణ్, ప్రసాద్ రెడ్డి,శేష్ రెడ్డి, శివ లింగం,గోపి సార్,యువజన కాంగ్రెస్ నాయకులు బోయిన. సాయి, మైనారిటీ నాయకులు హుస్సేన్, జరీనా,పొన్నేకంటి. నారాయణ,ప్రకాష్ రెడ్డి, నాగయ్య, అబ్దుల్, తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు సందర్భంగా ఆదరణ సేవ ఫౌండేషన్‌కు గ్రైండర్ వితరణ

మధిర సూర్య మేజర్ న్యూస్



గుర్రం శాన్వి పుట్టినరోజు సందర్భ ంగా నాయనమ్మ కృష్ణమ్మ,అమ్మ నాన్న లు వెంకటరమణ - రాణి బాబాయ్ పిన్ని నాగేశ్వరరావు బాల సౌందర్య బ్రదర్ రోషన్ ల సహకారంతో ఆదరణ సేవ ఫౌండేషన్ కి గ్రైండర్ వితరణ చేశారు ఫౌండేషన్ లోనే వృద్ధులు మతిస్థిమితం లేని వారికి అల్పా హారం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి గుర్రం శాన్వి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ శాన్వి కి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేశారు.

# మండలంలో ఘనంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

ఎర్రుపాలెంసూర్య మేజర్ న్యూస్ :-

మండల పరిధిలోని తక్కెళ్ళపాడు,బనిగండ్లపాడు గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను తక్కెళ్ళ పాడు గ్రామం లో డిసిసిబి డైరెక్టర్ ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, బనిగండ్లపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో పిసిసి సభ్యులు శీలం ప్రతాప్ రెడ్డి, మదిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ యన్నం పిచ్చిరెడ్డి, పెద్ద గోపవరం సొసైటీ అధ్యక్షులు శీలం.అక్కిరెడ్డి, మాజీ సర్పంచ్ జంగా పుల్లారెడ్డి, సొసైటీ డైరెక్టర్లు వేమిరెడ్డి వెంకటరెడ్డి,శివాలయం కమిటీ ప్రధాన కార్యదర్శి పెద్దమల్ల మోహన్ రావు, కృష్ణారెడ్డి, నరసింహారెడ్డి,నందిరెడ్డి, లక్ష్మణ్, బండారు. శ్రీనివాసరావు, గూడూరు శ్రీనివాస్ రెడ్డి,వేమిరెడ్డి.రామిరెడ్డి, తల్లపురెడ్డి. రామిరెడ్డి, బుంగ.పుల్లారావు, దాసరి మోక్షం, గూడూరు నరసింహారెడ్డి, ఎదురు కృష్ణారెడ్డి, మిద్దె. వెంకటేశ్వర్లు,యన్నం సుధాకర్ రెడ్డి, కుడుముల. నారాయణరెడ్డి,అయిలూరి నాగిరెడ్డి, మంద.సురేష్, మణికంఠ, రాము, గుర్రాల నాగభూషణ్ రెడ్డి, సాయి పవన్ రెడ్డి,ముక్కర రామకృష్ణ రెడ్డి, కూరపాటి కోటేశ్వరరావు,తలుపుల విజయ్ బాబు,టీవీ రెడ్డి, బొగ్గుల సాంబశివరెడ్డి, రామిరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, కమలాకర్, ప్రసాద్,నాగేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు





# ట్రైన్‌లో పాము భయందోళనలో ప్రయాణికులు

ఖమ్మం (సూర్య బ్యూరో):



ఖమ్మం....అండమాన్ ఎక్స్ ప్రెస్ ట్రైన్ బోగిలో పాము ప్రత్యక్షం అవడం తో పరుగులు తీసిన ప్రయాణికులు, విజయవాడ వైపు వెళ ్తున్న ట్రైన్ బోగి లో మల్లెమడుగు సమీపంలో పాము కనిపించడం తో ప్రయాణికులు భయం తో వణికి పోయారు,ఖమ్మం స్టేషన్ కి చేరుకోగానే అక్కడ ట్రైన్ ఆపేసి స్టేషన్ సీఐ పాములు పట్టే మస్తాన్ కి ఫోన్ చేసి చెప్పగా మస్తాన్ వచ్చి పామును పట్టడం తో ఊపిరి పీల్చుకున్న ప్రయాణికులు, సమాచారం ఇవ్వగానే వచ్చి పామును పట్టినందుకు సీఐ సురేష్ మస్తాన్ కి శాలువా కప్పి సత్కరించారు.

# మధిర లో ఘనంగా మంత్రి పొంగిలేటి జన్మదిన వేడుకలు

**మధిర, సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి, పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం మధిర మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డా. కోట రాంబాబు, ఐలూరి వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ శ్రేణులు ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. పేద ప్రజల ఆశాజ్యోతి, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడంతో, కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. జన్మదిన వేడుకలు సందర్భంగా స్థానిక కె.వి.ఆర్ హాస్పిటల్ లో రక్తదానం నిర్వహించిన అభిమానం చాటుకున్నారు. ఈ రక్తదానంలో డాక్టర్ కోటా రాంబాబు తో సహా పొంగలిటి అభిమానులు రక్తదానం చేశారు. అనంతరం స్థానికంగా ఉన్న అనాథ ఆశ్రమాలలో అన్నదాన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐలూరి వెంకటేశ్వర్ రెడ్డి యన్నం కోటేశ్వరరావు, కటికల సీతారాంరెడ్డి, అమరవాది సత్యనారాయణ రెడ్డి, యర్రగుంట రమేష్, మొగిలి అప్పారావు, కపిలవాయి సత్యనారాయణ రాజు, బండి వెంకటేశ్వర్లు, ఐలూరి జనార్దన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, పూర్ణయ్య, సుభాష్, నరసింహారావు, బుర్రా వెంకటనారాయణ, బాధా కృష్ణారెడ్డి, గుండా వీరారెడ్డి, గొడుగు కృష్ణ, నరోత్తమ రెడ్డి, గాలి కృష్ణ, గుండ్ల రత్నబాబు, చిలకా రాజేంద్ర ప్రసాద్, వెంపాటి ప్రభాకర్, షేక్ సలీం,





అక్కినపల్లి నాగేశ్వరావు, రాము, సోమ రవికాంత్, తమ్మిశెట్టి బాలకృష్ణ, కాశి కోటేశ్వరరావు, కూరపాటి రమేష్, ఇర్మియా, వెంపాటి రమేష్, దోర్నాల మణిబాబు, తుపాకుల శ్రీనివాసరావు, యర్రం శ్రీనివాసరెడ్డి, జాన్ రెడ్డి, వేమిరెడ్డి సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .....

## యస్.బి.ఐ.టి. అధ్యాపకురాలు కె. యోజనకు డాక్టరేట్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



స్థానిక యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాల ఈ.సి.ఈ. విభాగపు అధ్యాపకురాలు కె. యోజన తమిళనాడు అన్నామలై విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టా పొందినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు. "డీప్ లెర్నింగ్ బేస్డ్ అప్రోచ్ ఫర్ క్లాసిఫికేషన్ అండ్ ఐడెంటిఫికేషన్ ఆఫ్ అప్తల్ మిక్ ఇమేజస్" అనే అంశం పై డా. ఎల్. ధిలైరాని పర్యావేక్షణలో తను చేసిన పరిశోధనకు గాను ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్స్ట్రుమెంటేషన్ విభాగం నుండి పట్టాను పొందినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు.అధ్యాపకులు నిరంతర విద్యార్థులని, అత్యంత అనుభవం కలిగిన కె. యోజన డాక్టరేట్ పట్టా తమ కళాశాలకు, ఎలక్ట్రానిక్స్ విభాగానికి, విద్యార్థులకు దోహదపడుతుందని కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు యోజనాను అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా. జె. రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం క్యాంపు కార్యాలయంలో శీనన్న జన్మదినోత్సవ వేడుకల సందడి

### – పాల్గొన్న ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయం మంగళవారం ఉదయం పండుగ వాతావరణాన్ని తలపించింది. మంత్రి శీనన్న పుట్టినరోజు సందర్భంగా క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, రక్తదాన శిబిరం నిర్వహించగా కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాలొ ్గన్నారు.ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి హాజరై కేక్ కటింగ్ చేసి రక్తదాన శిబిరానికి శు భారంభం చేశారు.శీనన్న సేవా తత్వం, ప్రజల పట్ల అంకితభావం స్ఫూర్తిగా సుమారు 100 మందికి పైగా యువత, కార్యకర్తలు రక్తదానం చేయగా రక్తదా తలకు ఎంపీ రఘురాం రెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేశారు.



## నామినేషన్ దాఖలు చేసిన -మాటేటి



**ఖమ్మం (సూర్య బ్యూరో):** చాంబర్ ఆఫ్ కామర్స్ 2025 -28 కు 16 -11 -2025న జరగబోయే ఎన్నికలలో శ్రీ కురివెళ్ల ప్రవీణ్ కుమార్ -గొడవర్తి శ్రీనివాసరావు గారి ప్యానల్ నుండి సెంట్రల్ ఈసీ మెంబర్గా పోటీ చేస్తున్న మాటేటి కిరణ్ కుమార్ మంగళవారం నాడు నామినేషన్ దాఖలు చేశారు .ఈ కార్యక్రమంలో కొప్పు నరేష్ ,చిన్ని కృష్ణారావు ,చెరుకూరి కృష్ణమూర్తి ,గుర్రం ఉమామహేశ్వరరావు, గొడవర్తి నాగేశ్వరరావు మరియు వారి పానల్ సభ్యులైనటువంటి కురువేల్ల ప్రవీణ్ గొడవర్తి. శ్రీనివాస రావు కాంతారావు ,తూము లక్ష్మీనారాయణ , బాదే రవి , పొట్ల రామనాధం , వంగవీటి హరీష్ ,నేరెళ్ల శేషగిరి , మేడపైన లింగయ్య వీరితోపాటు వారి కుటుంబ సభ్యులు మాటేటి రామారావు ,మాటేటి నాగేశ్వరావు ,మాటేటి రాకేష్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు

## నూతన విద్యాధికారి వీరస్వామిని మర్యాద పూర్వకంగా కలిసిన కరెస్పాండెట్లు....

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

మండల నూతన విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన రాయల వీరాస్వామిని మంగళవారం ప్రయివేటు పాఠశాలల కరస్పాండెంట్స్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి చేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకి సంబంధించిన యూ డైస్ ప్లస్,ఆపార్ డేటా ఎంట్రీ వివరాలను ఎప్పటికప్పుడు నవీకరణ చేసి సహకరిస్తామని ఆయనకి తెలిపారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్లు చందన స్కూల్ బి.నాగార్జున,ప్రగతి విద్యాలయం కే.సీతారాములు,విద్యావికాస్ విద్యానికేతన్ దార చంద్ర శేఖర్,విజన్ స్కూల్ ఎండీ అజ్జు తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారుల మధ్య పొంగులేటి పుట్టినరోజు వేడుకలు

### – కేక్ కట్ చేసిన చిన్నారులు–పేద పిల్లలకు అన్నదానం

**కల్లూరు అక్టోబర్ 28( సూర్య న్యూస్)** తెలంగాణ రాష్ట్ర సమాచార ,గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఏజీఎం వర్షిప్ గ్రౌండ్లో చిన్నారుల మధ్య మండల కాంగ్రెస్ నాయకులు కాటేపల్లి కిరణ్ కుమార్, మట్టూరి జనార్ధన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఏ జియం వర్షిప్ చిన్నారులు కేక్ కట్ చేసి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పేద విద్యార్థులకు కాటేపల్లి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టెక్నో నాగిరెడ్డి, వేణు ,లక్ష్మారెడ్డి, రామిరెడ్డి,బొజ్జా, మజ్జు, పండు, ఇంతియాజ్, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.




## పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న హారిక నాయుడు

**ఖమ్మం , సూర్య టౌన్ న్యూస్ అక్టోబర్ 28**

తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిజన్మదిన వేడుకలను ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఓ బి సి ఉపాధ్యక్షురాలు హారిక నాయుడు పలు గ్రామాల్లో మండలాల్లో హాజరై కేక్ కట్ చేసి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి శుభకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా అమె పొంగులేటి శ్రీనివాసరెడ్డి రు ప్రజల మనిషి అని ఇందిరమ్మ ఇండ్లు భూ భారతి చట్టాలతో తెలంగాణ రాష్ట్రంలో ఉదయించే సూర్యుడిల పేద ప్రజల హృదయాల్లో వెలుగులు నింపారు అని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికితన వంతు కృషి చేస్తూ తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుని ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న మహొన్నతమైన వ్యక్తి పొంగులేటి అని ప్రజల పెద్ద కొడుకుగా ఉండి వారి కష్టాలను తీరుస్తున్నారని ఆమె అన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం 29, అక్టోబర్ 2025





## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- రైతులు వరి కోతలు వాయిదా వేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



2 లో..

# పొంగిపొర్లుతున్న అక్రమ మద్యం




అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-అశ్వారావుపేట మండలంలోని సరిహద్దు గ్రామాలు అక్రమ మద్యం రవాణాకు కేంద్రమయ్యాయి. కేంద్రపాలిత ప్రాంతాల నుండి పెద్ద మొత్తంలో మద్యం అక్రమంగా దిగుమతి అవుతుండటం స్థానిక ప్రజలను ఆందోళనకు గురి చేస్తోంది. ఎక్సైజ్ శాఖ కళ్ళు మూసుకున్న పరిస్థితి నెలకొంది. కొందరయితే ఇండ్లల్లో స్టాక్ పెట్టుకునే పరిస్థితి నెలకొంది.

2 లో..

## ప్రతి దివ్యాంగుడికి గుర్తింపు..

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్
- సదరం క్యాంపును పరిశీలించిన కలెక్టర్



కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్)- కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న దివ్యాంగుల వైకల్యం నిర్ధారణ సదరం క్యాంపును జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన క్యాంపులో దివ్యాంగుల వైద్య పరీక్షలు, ఆన్‌లైన్ దరఖాస్తుల ఎంట్రీ విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. దివ్యాంగులు ఆసుపత్రికి వచ్చిన క్రమంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను,సేవల లభ్యతను, నిర్ధారణకు ఉపయోగిస్తున్న పరికరాల పనితీరును కలెక్టర్ సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటుందని, ప్రతి దివ్యాంగుడికి అవసరమైన గుర్తింపు,సర్టిఫికేషన్ అందేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.



2 లో..

## నాయి బ్రాహ్మణ సంక్షేమ భవన నిర్మాణం కోసం కృషి చేస్తా

-కార్పొరేట్ శక్తుల నుంచి కులవృత్తులను కాపాడుకోవాలి

-రాష్ట్ర ప్రభుత్వం నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ కోసం ఐక్యంగా పోరాడాలి

-కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని

4 లో..



## కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదు

- నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవు
- నిషేధిత గంజాయిని రవాణా చేసే,సేవించే వారిపై కేసులు నమోదు చేయాలి
- డ్రగ్స్ రవాణాను అరికట్టడంతో పాటు ప్రజలకు అవగాహన కల్పించాలి
- వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్)- ప్రతి కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయం నుండి అయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.




2 లో..

# ఘనంగా మంత్రి పొంగులేటీ శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**-ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం.**
**-పాల్గొన్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు**





భద్రాచలం,సూర్య (మేజర్ న్యూస్)- భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటీ శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్, రక్తదానం శిబిరం, అన్నదానం, బైక్ ర్యాలీలలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగ సీతారాములు పాల్గొన్నారు. క్యాంప్ కార్యాలయంలో రత్నం రమాకాంత్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్, అనంతరం ఎండి జిందా, ఎండి నవాబ్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీలో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నాగ సీతారాములు, టిపిసిసి మెంబర్ బుడగం శ్రీనివాస్ యువతతో పాటు బైక్ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గిరిజన అభ్యుదయ హాల్లో ఎండి జిందా ఆధ్వర్యంలో జరిగిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమంలో హాస్పటల్ నందు వివిధ ప్రాంతాల నుంచి చికిత్స నిమిత్తం వచ్చిన పేషెంట్స్ కు మరియు వారి కుటుంబ సభ్యులకు, స్థానికులు భారీ సంఖ్యలో అన్నదానం ఏర్పాటు చేశారు.. ఆర్కే ఆధ్వర్యంలో అనాధాశ్రమంలో కేక్ కటింగ్, అన్నదానం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కొత్వాల ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి జన్మదిన ఘనంగా జన్మదిన వేడుకలు

**-కేకులు కట్ చేసి స్వీట్లు పంచిన ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులు**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- పేద ప్రజల అభివృద్ధి పొంగులేటి శ్రీనన్న ధ్యేయం అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన సందర్భంగా మంగళవారం పాల్వంచలో కొత్వాల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాధపురం పెద్దమ్మ తల్లి దేవాలయంలో శ్రీనన్న పేరున అభిషేకాలు చేశారు మండలంలోని 36 గ్రామపంచాయతీలలో ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులు కేకులు కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు బాణాసంచా పేల్చారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సమావేశాల్లో కొత్వాల మాట్లాడుతూ పార్లమెంటు సభ్యునిగా మంత్రి గా పొంగులేటి ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి లుగా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించేలా కార్యకర్తలు కృషి చేయాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలే జానకి రెడ్డి,మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు,ఆర్టిఏ నెంబర్ బాదర్ల జోషి,పాల్వంచ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్,ఎల్ డి ఎం కోఆర్డినేటర్ బద్దికిషోర్,రిటైర్డ్ ఏ డి ఈ వై వెంకటేశ్వరరావు,పెద్దమ్మ గుడి డైరెక్టర్లు చౌగాని పాపారావు, పెల్లి రామిరెడ్డి,భూక్య గిరిప్రసాద్, కాపర్తి వెంకటాచారి,ఉండేటి శాంతి వర్ధన్,దారా చిరంజీవి, ధర్మసోత్ ఉపేందర్ నాయక్,కొండం పుల్లయ్య మాలోత్ నందా నాయక్,భానోత్ బాలాజీ,బానోతు కుమార్,కీసర రామ్మూర్తి,ఎలికా వెంకటరావు, భూక్య శంకర్, బావ్ సింగ్,డిష్ నాగేశ్వరరావు,అలెక్స్, చింతలచెరువు రమేష్, చింతలచెరువు వేణు, భూక్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు

**-గ్రామగ్రామాన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి కేక్ కటింగ్**
**-రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ౦ తూము చౌదరి**



ఆధ్వర్యంలో 9 గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలు

లక్ష్మిదేవిపల్లి,సూర్య(మేజర్న్యూస్)- లక్ష్మిదేవిపల్లి మండలంలోని 31 పంచాయతీల్లో తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ప్రతి పల్లెల్లో వీధులన్నీ శీనన్న కటౌట్లు, ఫ్లెక్సీలతో నిండిపోయాయి. ప్రతి గ్రామంలో శీనన్న పుట్టిన రోజు వేడుకల కోలాహలమే కనిపించింది. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి ఆదేశాలతో కేక్ కటింగ్లు, అన్నదాన కార్యక్రమాలతో ఆయన అభిమానులు, కాంగ్రెస్ నేతలంతా సమాజ, సామాజిక కార్యక్రమాల్లోనే నిమగ్నమయ్యారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి ఆధ్వర్యంలో లక్ష్మిదేవిపల్లి మండలంలోని లక్ష్మిపురం, ప్రశాంత్ నగర్, చాతకొండ, హేమచంద్రాపురం, సీతారాంపురం, వేపలగడ్డ, పంచాయతీల్లో స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెదబాబు, సొసైటీ వైస్ చైర్మన్ కూచిపూడి జగన్, పూణెం శ్రీనివాస్, జిల్లా మైనార్టీ కార్యదర్శి ఎండి గౌస్ పాషా, అంతడుపులకృష్ణ, అప్సర్ ఖాన్, బలరాం నాయక్, సూరిబాబు, మాజీ సర్పంచులు బండ వెంకటేశ్వర్లు, సేవ, లాలు, తాటి పద్మ, భూక్య పద్మ, బాదావత్ అనూష, పూణెం సంధ్య, చింత సుజాత, గాంధీ, భరత్, నందు, బోయినపల్లి రాము, ఉబ్బని రాజు, కొంపల్లి వీరయ్య, సమ్మయ్య, మతిన్, తదితరులు పాల్గొన్నారు.



# పొంగి పొర్లుతున్న అక్రమ మద్యం

స్థానిక సమాచారం ప్రకారం, ఆంధ్రప్రదేశు సరిహద్దులోని కొన్ని మార్గాల ద్వారా రాత్రివేళల్లో మద్యం రవాణా నిర్బంధం లేకుండా సాగుతోంది. సీసాలు, కార్టన్ల రూపంలో వచ్చే ఈ సరుకు కొంతమంది వ్యక్తిగత దుకాణాలకు చేరుతోంది. ఈ అక్రమ వ్యాపారంతో మద్యం మాఫియా లక్షలాది రూపాయలు సంపాదిస్తున్నాయనీ, ప్రజా ఆరోగ్యమే ప్రమాదంలో పడుతోందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అశ్వారావుపేటకు చెందిన ఒక గ్రామ పెద్ద మాట్లాడుతూ, "ఇటీవలి నెలల్లో మద్యం విక్రయం బాగా పెరిగింది. ఎక్కువగా రాత్రివేళలే సరుకు దిగుతుంది. అధికారులు దృష్టి సారించకపోతే ఈ సమస్య మరింత పెరుగుతుందని అన్నారు. మరొక గ్రామ యువకుడు మాట్లాడుతూ "మేము సమాచారమిచ్చినా చర్యలు తీసుకోవడంలేదు. ఇంత పెరిగిన మాఫియాను అదుపు చేసేది ఎవరూ కనిపించడం లేదు," అని వాపోయాడు. ప్రజలు మాత్రం దాడులు చేసి చర్యలు తీసుకోవాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు. అక్రమ మద్యం మాఫియాను అరికట్టకపోతే యువతలో మద్యం వ్యసనం మరింత పెరిగి సామాజిక సమస్యలుగా మారుతుందన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి.

# కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదు.

నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవన్నారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.నిషేధిత గంజాయి అక్రమరవాణా, మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిషేధిత గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. చైతన్యం కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. దొంగతనం కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్),వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు.ట్రాఫిక్ నియమాలను పాటించకుండా మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ,డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, జిల్లాలోని సిఐలు,ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి దివ్యాంగుడికి గుర్తింపు.. సర్టిఫికేషన్ అందేలా చర్యలు

ప్రభుత్వం అందిస్తున్న యూనిక్ డిసెబిలిటీ ఐడెంటిటీ కార్డులు తెలంగాణ రాష్ట్రంతోపాటు దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కూడా గుర్తింపు పొందుతాయని ఆయన తెలిపారు.ఈ కార్డుల ద్వారా దివ్యాంగులు ఆరోగ్య, విద్య, ఉపాధి, రవాణా వంటి రంగాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను సులభంగా పొందగలరని పేర్కొన్నారు. ప్రతి దివ్యాంగుడు సమాజంలో సమాన హక్కులు, అవకాశాలు పొందేలా ప్రభుత్వ యంత్రాంగం సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా యూడీఐడీ కార్డుల కోసం దరఖాస్తు చేసిన దివ్యాంగులకు ఆసుపత్రిలో వైకల్యం నిర్ధారణ కోసం సదరం స్లాట్ బుకింగ్ చేయాలని, ముందుగానే దరఖాస్తుదారులకు సమాచారం అందించి సమయానికి పరీక్షలు జరిగేలా చూడాలని ఆయన సూచించారు. వైద్య పరీక్షల సమయంలో అవసరమైన వైద్య నిపుణులు, పరీక్షా పరికరాలు, సాంకేతిక సిబ్బంది పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అలాగే క్యాంపు ప్రాంతంలో దివ్యాంగులు ఇబ్బంది పడకుండా రిసెప్షన్ సెంటర్, కుర్చీలు, నీడ, తాగునీరు, టాయ్‌లెట్స్, ర్యాంప్, వీల్‌చెయిర్ వంటి ప్రాథమిక వసతులు కల్పించాలని సూచించారు. దివ్యాంగులకు అనుకూలమైన వాతావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా భావించాలని ఆయన అన్నారు.పరీక్షల అనంతరం ప్రతి దివ్యాంగుడి వైకల్యం శాతం, వ్యక్తిగత వివరాలు మరియు వైద్య నిపుణుల సర్టిఫికేషన్ వివరాలను సమగ్రంగా యూడీఐడీ పోర్టల్‌లో నమోదు చేయాలని, ఎటువంటి లోపాలు లేకుండా డేటా ఎంట్రీ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. దివ్యాంగుల సమాచారం డిజిటల్ రూపంలో భద్రపరచడం వల్ల భవిష్యత్తులో వివిధ పథకాల అమలుకు అది బలమైన ఆధారంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, వైద్య నిపుణులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-రైతులు వరి కోతలు వాయిదా వేసుకోవాలి**
**-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**




కొత్తగూడెం సూర్య (మేజర్‌న్యూస్)- జిల్లా వ్యాప్తంగా తుపాను ప్రభావంతో రాబోయే రెండు రోజుల్లో విస్తారమైన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచించారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని పల్లెలు, పట్టణాలు, నదీ పరివాహక ప్రాంతాల్లో నివసించే ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, తక్కువ ఎత్తు ప్రాంతాల్లో వర్షపు నీరు చేరే అవకాశం ఉండటంతో అటువంటి ప్రాంతాల్లో నివసించే వారు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. రహదారులు, వంతెనలు, చెరువులు, వాగులు దాటే సమయంలో జాగ్రత్తగా ఉండాలని, పిల్లలు, వృద్ధులు అవసరమైతే బయటకు వెళ్లకుండా ఇంట్లోనే ఉండాలని సూచించారు. విద్యుత్ తీగలు తెగిపోయిన చోట్ల, చెట్లు కూలిన ప్రదేశాల్లో ప్రజలు చేరరాదని కలెక్టర్ హెచ్చరించారు. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో తుపాను ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలో విస్తారంగా సాగు చేసిన వరి పంట కోతలకు సిద్ధంగా ఉన్న నేపథ్యంలో రైతులు రాబోయే రెండు మూడు రోజులపాటు కోతలను వాయిదా వేసుకోవాలని ఆయన తెలిపారు. ఇప్పటికే కోసిన పంటను సురక్షిత ప్రదేశాలకు తరలించి, ఎత్తయిన ప్రదేశాల్లో నిల్వ చేయాలని సూచించారు. కోసిన పంటపై టార్పాలిన్ లేదా ఇతర కవర్‌లతో కప్పి వర్షపు నీరు తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పంటను నష్టపోకుండా రైతులు ముందస్తు చర్యలు తీసుకోవడం ద్వారా ఆర్థిక నష్టాలను నివారించుకోవచ్చని కలెక్టర్ చెప్పారు. పంట నిల్వ కేంద్రాల వద్ద నీరు చేరకుండా మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాలలో అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# రైతు సంక్షేమానికి కృషి విజ్ఞాన కేంద్రాల పాత్ర కీలకం

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**







కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)-రైతు సంక్షేమానికి కృషి విజ్ఞాన కేంద్రాల పాత్ర కీలకం అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం కొత్తగూడెం లోని కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె) ను సందర్శించారు. ఈ సందర్భంలో భాగంగా ఆయన కేంద్రంలో చేపడుతున్న నూతన వ్యవసాయ సాంకేతిక పద్ధతులు, భూసార పరీక్షా కేంద్రం కార్యకలాపాలు, సమగ్ర వ్యవసాయ నమూనా యూనిట్లను సమీక్షించారు. కేంద్రంలోని పరిశోధన, శిక్షణా కార్యక్రమాలు, రైతు అవగాహన కార్యక్రమాలపై శాస్త్రవేత్తలతో చర్చించి, రైతు సంక్షేమానికి కృషి విజ్ఞాన కేంద్రం అందిస్తున్న సేవలను ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ టి.భరత్ జిల్లా వ్యాప్తంగా రైతులకు అందిస్తున్న సాంకేతిక మార్గదర్శకత, పంటల విస్తరణ కార్యక్రమాలు, వివిధ ప్రభుత్వ పథకాల అనుసంధానం, శిక్షణా కార్యక్రమాలపై కలెక్టర్‌కి సమగ్రంగా వివరించారు. అనంతరం గిరిజన ఉపాధి పథకం (ట్రైబల్ సబ్ ప్లాన్) కింద కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇల్లందు మండలంలోని పోపెల్లి గ్రామానికి చెందిన రైతులతో ముచ్చటించి, పట్టుపురుగుల పెంపకం, విప్పపువ్వు సాగు, సమగ్ర వ్యవసాయం పద్ధతులు వంటి ఆధునిక వ్యవసాయ విధానాలపై వారికి అవగాహన కల్పించారు. రైతులు ఆధునిక పద్ధతులను అవలంబిస్తే పంటల దిగుబడి పెరుగుతుందని, ఆదాయం కూడా పెరుగుతుందని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. రైతులకు శాస్త్రీయ అవగాహన, సాంకేతిక సహాయం, సమగ్ర వ్యవసాయ పద్ధతుల ప్రచారం ద్వారా రైతు ఆదాయాన్ని పెంచడంలో ఈ కేంద్రాల పాత్ర అత్యంత ప్రాముఖ్యమైనదని పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ కృషి విజ్ఞాన కేంద్రంలో చేపట్టవలసిన అభివృద్ధి పనులు, భవిష్యత్ ప్రణాళికలు, విత్తనోత్పత్తి క్షేత్రాలు, రైతు మద్దతు సేవలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయన భూసార పరిశీలన సదుపాయాలు విస్తరించాలి, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా పంట రకాలను అభివృద్ధి చేయాలి, రైతులకు సాంకేతికత చేరే విధంగా డిజిటల్ అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. అనంతరం కలెక్టర్ చేతులమీదుగా గిరిజన రైతులకు టార్పాలిన్లు, వ్యవసాయ ఉపయోగ సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమం లో శాస్త్రవేతలు డాక్టర్. హేమ శరత్ చంద్ర, బి.శివ, రైతులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**- ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**



దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్)-మండల పరిధిలోని గండగులపల్లి గ్రామంలో ఈనెల 30వ తేదీన బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పటల్, రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ హైదరాబాదు వారి ఆధ్వర్యంలో నిర్వహించబోయే ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అశ్వరావుపేట నియోజకవర్గ శాసన సభ్యులు జారే ఆదినారాయణ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షను ముందు జాగ్రత్తగా చేయించుకోవడం వలన వ్యాధిని ప్రాథమిక దశలోనే తెలుసుకోవచ్చునని, ఈ క్రమంలోనే ప్రాథమిక దశలో తెలుసుకున్న అనంతరం చికిత్స సులువు అవుతుందని తెలిపారు. ఈ దిశలోనే ఆరోగ్యాన్ని ముందస్తు జాగ్రత్తగా కాపాడుకునేందుకు ఈ పరీక్షలు ఉపయోగపడతాయని కావున 30 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో పరీక్షలు చేయించుకోవాలని ఆయన కోరారు. కుటుంబంలో క్యాన్సర్ చరిత్ర కలిగిన వారు తప్పకుండా ఈ పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు.

## కారుణ్య నియామకాల కొరకు ముఖాముఖీ



ఇల్లందు ఆర్‌సి, సూర్య (మేజర్‌న్యూస్)-సింగరేణి కాలరీస్ ఇల్లందు ఏరియా జి.యం. వి.కృష్ణయ్య ఆదేశాల మేరకు కారుణ్య నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగుల వారసులకు జి.యం కార్యాలయం లో ముఖాముఖీ (ఇంటర్వ్యూ) నిర్వహించారు. ఈ సందర్భముగా యస్ ఓ టూ జి.యం రామస్వామి, కే.ఓ.సి. ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవిందా రావు, జే,కే 5.ఓ.సి ప్రాజెక్ట్ ఆఫీసర్ సి.ఆర్.బి. ప్రసాద్ రావు మాట్లాడుతూ ఇల్లందు కే.ఓ.సి., జే.కే.5 ఓసి,ఎన్విరాల్ మెంట్ నుండి కారుణ్య నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగుల వారసుడలకు వారి కుటుంబ సభ్యుల, సాక్షుల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. అన్ని వివరాలు నమోదు చేయడమైనదని, ఇంటర్వ్యూలు పూర్తి అయిన తరువాత అందరిని వైద్యపరీక్షల కొరకు పంపించి తరువాత నియామక ఉత్తర్వులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.జి.యం. (పర్సనల్) అజ్మీర తుకారాం, ఎన్విరాల్ మెంట్ అధికారి యాన్.సతీష్ కుమార్, డియ్యై (పి.యం) శ్యాం ప్రసాద్, సంక్షేమ అధికారులు ఇక్బాల్ షరీఫ్, అశోక్, క్లార్క్ అపర్ణ, తదితరులు పాల్గొన్నారని అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం తెలిపారు.

## ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు



అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్‌న్యూస్)-అశ్వారావుపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, అశ్వారావుపేట నియోజకవర్గ నాయకులు జూపల్లి రమేష్ అశ్వారావుపేట క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు, ప్రజాప్రతినిధులతో కలిసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూపల్లి రమేష్, జూపల్లి ప్రమోద్,దండా బత్తుల నరేష్, నిండా హరిబాబు, సుంకవలి వీరభద్రరావు, తుమ్మ రాంబాబు, సూరనేని ఫణి, చిన్నంశెట్టి సత్యనారాయణ, షేక్ మునీర్ భాష ,నార్లపాటి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు



ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) - తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు ఎమ్మెల్యే కనకయ్య, లక్ష్మీ దంపతులు ముఖ్యఅతిథులుగా హాజరై 50కేజీల కేక్ కట్ చేసి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ, మండల, మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కౌన్సిలర్స్, 24వార్డుల ముఖ్యకార్యకర్తలు, నాయకులు, కాంగ్రెస్ యూత్ విభాగం, కాంగ్రెస్ మహిళా కమిటీ, ఐఎన్టీయూసీ నాయకులు, ప్రజలు, కనకన్న, శీనన్న అభిమానులు పాల్గొన్నారు.

## మణుగూరు ఓ సి విస్తరణతో..

# మరో పదిహేనేళ్ల వరకు ఢోకాలేదు

**-సమీప గ్రామాల జోలికి వెళ్ళము**
**- ఏరియా జియం రాంచందర్**







మణుగూరు ఆర్‌సి,సూర్య (మేజర్‌న్యూస్)- సుమారు యాభై సంవత్సరాల క్రితం మణుగూరు ఏరియాలో సింగరేణి బొగ్గు గనులు ప్రారంభమయ్యాయి.తొలినాళ్లలో భూగర్భ గనుల ద్వారా బొగ్గు ఉత్పత్తిని సాధించేవారు.కార్మికుల సంఖ్య కూడా అప్పట్లో అధికంగానే ఉండేది. మణుగూరు ఏరియాలో ఐదువేల మందికి పైగా పనిచేసిన రోజులు కూడా ఉన్నాయి. కాలక్రమేనా సింగరేణిలో యంత్రాల వినియోగం పెరగడంతో పాటు భూగర్భ గనుల స్థానంలో ఉపరితల గనులు వచ్చాయి.దీంతో కార్మికులు సంఖ్య క్రమంగా తగ్గుతూ వచ్చింది.ప్రస్తుతం ఏరియాలో 2313 మంది కార్మికులు పనిచేస్తున్నారు.అంతే కాకుండా సింగరిణికి సుమారు ఐదువేల కాంట్రాక్టు కార్మికులు కూడా పనిచేస్తున్నారు.ఉపరితల గనుల ఏర్పాటులో భాగంగా మల్లేపల్లి గోదావరి నది సమీపంలో మణుగూరు ఓసిని ప్రారంభించి తద్వారా బొగ్గు ఉత్పత్తి జరుగుతోంది.మళ్లీ ఓసి విస్తరణ కోసం పనులు కొనసాగుతున్నాయి. మణుగూరు ఉపరితల గని విస్తరణతో మరో పదిహేనేళ్ల వరకు మణుగూరుకు ఢోకా లేదని ఏరియా జియం దుర్గం రాంచందర్ స్పష్టం చేశారు.స్థానిక జిఎం కార్యాలయంలో సూర్య దినపత్రికతో ప్రత్యేకంగా మాట్లాడారు.మణుగూరు ఓ సి విస్తరణ కోసం భూ సేకరణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయని తెలిపారు.813 ఎకరాల ఆరు గుంటల భూమితో పాటు 58.5105 హెక్టార్ల అటవీ భూమి పూర్తి అనుమతులు వచ్చే ఏడాది మార్చి నాటికి వస్తే వెంటనే పనులు ప్రారంభం అవుతాయన్నారు. సంవత్సరానికి 21 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా మణుగూరు ఓసి పనిచేస్తుందన్నారు. ప్రస్తుతం పీకేఓసీ ద్వారా ఏడాదికి 104.5 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధిస్తున్నామన్నారు. మణుగూరు ఓసి కంటే ఐదురెట్లు ఉత్పత్తి వస్తుందన్నారు. కానీ మరో ఐదేళ్ళ వరకే పీకేఓసీ నడుస్తుందన్నారు. పీకేఓసి డిప్ సైడ్ బొగ్గు నిల్వలు ఉన్నాయని వాటికి కూడా అనుమతులు వస్తే మణుగూరు మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు.

**-సమీప గ్రామాల జోలికి వెళ్ళం - ఏరియా జి యం రాంచందర్**

మణుగూరు ఓసి విస్తరణలో భాగంగా సమీప గ్రామాలైన రాజుపేట, విఠల్ రావు నగర్, తిర్లాపురం గ్రామాల జోలికి వెళ్ళమని ఏరియా జిఎం సూర్య దినపత్రికకు స్పష్టం చేశారు.ఓసి విస్తరణతో సమీప గ్రామాలకు ఎటువంటి ప్రమాదం ఉండదని అందువల్ల గ్రామాల జోలికి పోమన్నారు.

# నాయి బ్రాహ్మణసంక్షేమ భవన నిర్మాణం కోసం కృషి చేస్తా

**-కార్పొరేట్ శక్తుల నుంచి కులవృత్తులను కాపాడుకోవాలి**
**-రాష్ట్ర ప్రభుత్వం నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ కోసం ఐక్యంగా పోరాడాలి**
**-కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని**





కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం 500/82 జిల్లా మహాసభ కొత్తగూడెం శేషగిరి భవన్ ఏఐటియుసి కార్యాలయంలో కొమరవెల్లి రవీందర్ అధ్యక్షతన జరిగినది. మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ శాసనసభ సభ్యునిగా గతంలో 2009 ప్రస్తుతం 2023 గెలిచిన కాడి నుండి చేతివృత్తుల వారికి చేతిని ఇచ్చే సంక్షేమ నిధులు వారి భవన నిర్మాణాల కోసం ఎమ్మెల్యే పండు కింద కేటాయిస్తున్నారని నాయి బ్రాహ్మణులకు కూడా రూ 25 లక్షలు నాయి బ్రాహ్మణ భవన నిర్మాణ సంక్షేమ కార్యాలయం కోసం మంజూరు చేశానని తెలిపారు. వృత్తిదారులకు ఎప్పుడు ఏ అవసరమున్న సిపిఐ పార్టీ అండగా ఉంటుందని నేను ప్రజల మనిషిని నిరంతరం ప్రజల సంక్షేమం కోసం ఆలోచన చేస్తానని వారన్నారు, వృత్తిదారులపై కార్పొరేట్ వ్యవస్థ ఉక్కు పాదం మోపుతుందని కార్పొరేట్ సెలూన్లు పెట్టి సామాన్య వృత్తిదారులను పొట్ట గొడుతున్నదని ఆ విధానాన్నితిప్పి కొట్టాల్సిన బాధ్యత ప్రతి వృత్తిదారిపై ఉన్నదని అందుకు కమ్యూనిస్టు పార్టీగా మీకు మేము అండగా ఉంటామని జిల్లా కార్యదర్శి సాబీర్ పాష అన్నారు. నాయి బ్రాహ్మణుల వృత్తిపై పేటీఎం డ్రాకు కల్పించే విధంగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఆలోచన చేయాలని ఆదాని, అంబానీ లాంటి బడా పెట్టుబడిదారులు మంగలి వృత్తిని హైజాక్ చేస్తూ నాయి బ్రాహ్మణులను రోజు కూలీలుగా పెట్టుకుంటున్నారని ఈ విధానం రూపుమాపేలా ప్రభుత్వాలు ఆలోచన చేయాలని అన్నారు.సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, రాష్ట్రసంఘఉపాధ్యక్షులు తూముల శ్రీనివాస్ మాట్లాడుతూ తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్ నియామకం చేసి జిల్లాకు ఒక డైరెక్టర్ ని ఎంపిక చేసి నాయి బ్రాహ్మణ సంక్షేమ నిధి 200 కోట్లు ప్రకటించాలని అలాగే మృత్తిదారుల సెలవులకు ఇస్తున్నారు 250 యూనిట్ల కరెంటు పెండింగ్ బిల్లులు అంటూ వృత్తిదారులను వేధిస్తున్నారని ఎలక్ట్రిసి డిపార్ట్మెంట్కు సరైన సూచనలు ఇచ్చి మృత్తిదారుల సెలూన్ లపై ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ దాడీలు చేయకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని వారన్నారు ఈ జిల్లా మహాసభల్లో, జిల్లా అధ్యక్షులుగా తూముల సదానందం ప్రధాన కార్యదర్శి రాచకొండ నాగేశ్వరరావు వర్కింగ్ ప్రెసిడెంట్ రావ్ ముత్యాల లక్ష్మణ్ కోశాధికారి సోములపల్లి బాలకృష్ణ గౌరవ అధ్యక్షులుగా తూముల శ్రీనివాస్, కొమరవెల్లి రవీందర్, మల్లెల నరసింహారావు, కురిమిళ్ళ దుర్గయ్య, గౌరవ సలహాదారులుగా కొలిపాక వెంకటేశ్వరరావు, చందర్ల పాటి మణికుమార్‌రావు,ఉబ్బనపల్లి వెంకటేశ్వరరావు, మంత్రి కురిమిళ్ళ వెంకన్న, ఉరిమిళ్ళ శంకర్, జిల్లా అధికార ప్రతినిధిగా సోములపల్లి వెంకటేశ్వర్లు (ఎస్ వి), ఉపాధ్యక్షులుగా మంతెన శాంతారావు, జంపాల వెంకన్న, కురిమిళ్ళ రవికుమార్, అవుదుర్తి రాజేష్, సహాయ కార్యదర్శులుగా శేషాద్రి వినోద్, అవుదుర్తి వెంకటరావు, శ్రీరాముల ఉదయకుమార్, మంతెన శ్రీనివాస్, దేవరకొండ శ్రీనివాస్, ప్రచార కార్యదర్శులుగా కొత్తగట్టు రమేష్, సంఘపు భీమ్ రాజ్, కుదురుపాక రమేష్, ముత్యాల వేణు, మాదాసు, సత్యనారాయణ, చంద్రగిరి మురళి, ఏకగ్రీవంగా ఎన్నికున్నారు.

## దమ్మపేటలో ఘనంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జన్మదిన వేడుకలు



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) - తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ, రెవిన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు వేడుకలు మండల కేంద్రంలోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో భారీ కేకును కట్ చేసి మంత్రి పొంగిలేటికి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తూ గృహ నిర్మాణ శాఖ మంత్రిగా గూడు లేని పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేసి ప్రజా బాంధవుడుగా నిలిచిన పొంగిలేటి శ్రీనివాసరెడ్డి ఇటువంటి పుట్టిన రోజులు రాబోవు రోజులలో ఎన్నో జరుపుకోవాలని స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బాణాసంచాలు కాల్చి మంత్రి పొంగిలేటికి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు చిన్నశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అత్తులూరి వెంకట రామారావు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిన్నశెట్టి చిట్టిబాబు, పార్టీ యువ నాయకుడు చామర్తి గోపి శాస్త్రి, పట్టణ నాయకులు రొయ్యల కుమార్, యువజన నాయకుడు చిన్న శెట్టి గోపి, సుధా పల్లి నాగరాజు, దాస రోజు బ్రహ్మాచారి, అయ్యప్ప, తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**-గుండాల సీఐ ఎల్ రవీందర్**



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-నిషేధిత గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని వాటిని సేవించి అమూల్యమైన జీవితాలను నాశనం చేసుకోవద్దని గుండాల సీఐఎల్ రవీందర్ సూచించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు మంగళవారం మండల కేంద్రంలో గుండాల పోలీస్ ల ఆధ్వర్యంలో డ్రగ్స్ వినియోగానికి వ్యతిరేఖంగా 2 కె రన్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిషేదిత గంజాయి వంటి మత్తు పదార్థాల వలన కలిగే అనర్థాలను గురించి విద్యార్థులకు యువతకు అవగాహన కల్పించారు.జిల్లా పోలీసులు చేపట్టిన చైతన్యం - డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమాలలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు పోలీసులు చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి సహకరించాలని కోరారు. గంజాయి అక్రమ రవాణా చేసే వారి సమాచారం అందించి భాధ్యత గల పౌరులుగా తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని అన్నారు.మత్తుకు బానిసలై యువత తమ భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారని తెలిపారు. ఎవరైనా నిషేదిత గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ గానీ,విక్రయిస్తూ గానీ, సేవిస్తూ గానీ పట్టుబడితే అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుని,అవసరమైతే ఉన్నతాధికారుల అదేశాలతో పీడి యాక్టులను కూడా నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో గుండాల యస్ ఐ సైదా రవూఫ్, ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు యువత పాల్గొన్నారు.



# కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ వైద్యసేవలు ఒక వరం

– సింగరేణి కాంట్రాక్టర్లతో జీఎం సమావేశం



ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)– సింగరేణి కాంట్రాక్టు కార్మికులు, కాంట్రాక్టర్ల ఈఎస్ఐ వైద్యసేవల కొరకు నిర్వహించే రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఇల్లెండ్ ఏరియాలోని వైసీఓసి క్లబ్లో ఇల్లందు ఏరియా జియం వి.కృష్ణయ్య మంగళవారం లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భాగా జియం మాట్లాడుతూ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల పాలిట ఈఎస్ఐ(ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్) వైద్యసేవలు ఒక వరం లాంటిదని, బహుళ ప్రయోజనకర పదకం అని, కాంట్రాక్ట్ కార్మికులకు ఎంతగానో లబ్ధి చేకూర్చుతుందని తెలిపారు. ఈపధకం అమలుకు కృషిచేసిన సింగరేణి సిఎండి బలరాం నాయక్ కృషి ప్రశంసనీయమని ఇల్లందు ఏరియా జియం వి.కృష్ణయ్య పేర్కొన్నారు. వైద్యం ఈనాడు ఎంతో ఖర్చుతో కూడుకున్నదని ఇలాంటి సమయంలో కాంట్రాక్ట్ కార్మికులతోపాటు వారి కుటుంబసభ్యులకు వర్తించేవిదంగా మెరుగైన వైద్య సదుపాయాలు, అనేక సంక్షేమ పథకాలు ఈఎస్ఐలో ఉన్నాయని తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికుల పిల్లలకు కూడా మెడికల్ కాలేజీల్లో సీట్ల ప్రాధాన్యత ఇవ్వడం ఎంతో మంచి అంశమని అన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు ఇది బహుళ ప్రయోజనకర పథకం కావున ప్రతికాంట్రాక్టర్ తమ కార్మికులను తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకునేలా చూడాలని సూచించారు. అనంతరం ఈఎస్ఐ ఖమ్మం బ్రాంచ్ మెనేజర్ సాయికుమార్ మాట్లాడుతూ.. ఈఎస్ఐ వైద్యసేవల ప్రయోజనాలను వివరించారు. బీమా చేయబడిన కార్మికులు, వారి కుటుంబాలకు వివిధరకాల వైద్యసేవలను అందిస్తుందని తెలిపారు. అవుట్ పేషంట్ చికిత్సలో సాధారణ వైద్య సంప్రదింపులు, చికిత్స, మందులు, నిపుణుల సంప్రదింపులు, ఆసుపత్రి చేరిక సేవలు ఉంటాయని చెప్పారు. ఇన్ పేషంట్ సేవలు, నిపుణుల సేవలు, మందులు, ఇంజెక్షన్లు ఉచితంగా లభిస్తాయని ఆయుష్ వైద్యపద్ధతులు కూడా అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఇతర ప్రయోజనాలలో ఉద్యోగం కోల్పోయిన వారికి నగదుభృతి, మరణించినవారిపై



ఆధారపడిన వారికి భృతితో పాటు రూ 21వేల లోపు నెలవారీ జీతం పొందే కార్మికులకు ఈసేవలు వర్తిస్తాయని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీజియం పర్సనల్ అజ్మీరా తుకారాం, డీజియం సివిల్ రవికుమార్, ఏరియా సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి, శ్యాంప్రసాద్, సంక్షేమఅధికారి ఇక్బాల్ షరీఫ్, గుర్తింపుసంఘం బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షులు జే.వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు, క్లర్స్, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై వాహనాలు నిలిపి వాహనదారులకు ఇబ్బందులు కలిగించొద్దు

–పలు దుకాణాలలో ముమ్మర తనిఖీలు



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– కిరాణా, పలు దుకాణాల ఎదుట రోడ్లపై వాహనాలు నిలిపి వాహనదారులకు ఇబ్బందులు కలిగించవద్దని, గంజాయి, గుట్కా వంటి చెడు అలవాట్లను మానుకోవాలని, యువత భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని టేకులపల్లి ఎస్సై అలకుంట రాజేందర్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు టేకులపల్లి మండల కేంద్రంలోని పలు హోల్ సేల్ కిరాణం, బడ్డీ దుకాణాలలో ఆధ్వర్యంలో మంగళవారం తనిఖీలు నిర్వహించారు. పలు దుకాణాలలో నిషేధిత పొగాకుఉత్పత్తులను, గంజాయిని అమ్మే అవకాశం ఉన్నందువలన ముందస్తు జాగ్రత్తగా పాన్ షాపులను, పలు హోల్సేల్ కిరాణాలను, దుకాణాలను టేకులపల్లి ఎస్సై అలకుంట రాజేందర్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూషాప్ లలో గుట్కా, తంబాకు, ఖైని ఉత్పత్తులను వినియోగించకూడదని హెచ్చరించారు. గంజాయి, గుట్కా, తంబాకు, పాన్ మసాలా అలాంటివన్నీ మనిషి జీవితాన్ని అంధకారంలోనికి నెట్టి వేస్తుందన్నారు. ఇది తెలుసుకుంటే మీ కుటుంబంతో హాయిగా ఉండొచ్చని అన్నారు. పలు నిర్మానుష ప్రదేశాలలో తనిఖీలు ముమ్మరంగా నిర్వహించారు. గంజాయి, గుట్కా మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. టేకులపల్లి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పత్తి, మొక్కజొన్నకు మద్దతు ధర ప్రకటించాలి.




టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–రైతు పండించినపత్తి, మొక్కజొన్న, వరి పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, తడిసిన ధాన్యంను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ, టేకులపల్లి మండల కేంద్రంలో అఖిల భారత రైతు కూలీ సంఘం, మండల కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి , సీనియర్ అసిస్టెంట్ కువినతిపత్రం మంగళవారం అందజేసారు. ఆ సంఘం మండల అధ్యక్షులు గుగుతోతు రాంచందర్ అధ్యక్షతన న్యూడేమోక్రసి టేకులపల్లి మండల కార్యదర్శి కల్తీ.వెంకటేశ్వర్లు, అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా నాయకులు భూక్య హర్జ్యలు మాట్లాడారు. రైతులు కష్టపడి పండించిన పంటను ,తక్కువ ధరలకే కొనుగోలు చేసి, నిలువ దోపిడీకి పాల్పడుతున్నారని, మార్కెటు సంక్షోభాలను సృష్టిస్తున్నారు. వ్యవసాయ పెట్టుబడిని, రైతుల రెక్కల కష్టాన్ని, లెక్క కట్టి, మొక్కజొన్న లకు రూ. 2928, పత్తి కి రూ. 10075 , వరి కి 2389 లు మద్దతు ధర ను ప్రభుత్వం నిర్ణయించాలన్నారు. పాలకులు కార్పొరేట్ కంపెనీల షరతులకు ,లోబడి తక్కువ మద్దతు ధర నిర్ణయించడం ద్వారా, పేద రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. మండలంలో ప్రభుత్వ, వ్యవసాయ మార్కెట్ కు సంబంధం లేకుండా, ఏర్పాటు చేస్తున్న, పత్తి చిల్లర కౌంటర్లను వెంటనే ఎత్తివేయాలని, అనుమతి లేకుండా చిల్లర కౌంటర్లు ఏర్పాటు చేసిన, వారి పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైవేట్ వ్యాపారుల దోపిడీ ని అరికట్టాలని,వీరి నుండి రైతులకు జరుగుతున్న ,నష్టాన్ని లెక్క కట్టి ప్రభుత్వమే చెల్లించాలని, అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని,తడిసిన ధాన్యం ను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్, అఖిల భారత రైతు కూలీ సంఘం మండల నాయకులు భూక్య. నర్సింగ్, వెంకట్రాం, రాంచందర్, రాం కొట్టి,కిర్య, మంగీలాల్, భీక్య, స్వామి, సామ్య తదితరులు పాల్గొన్నారు.

## కమటం నరేష్ ఆధ్వర్యంలో
# మంత్రి జన్మదిన వేడుకలు



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని మొండికుంట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కమటం నరేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను గ్రామ కమిటీ అధ్యక్షులు కొండ బత్తుల ఉపేందర్ పిఏసిఎస్ మాజీ చైర్మన్ కందిమల్ల రామ్ రెడ్డి కేకును కట్ చేసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ నిత్యం ప్రజలతో మమేకపై ప్రజా పాలన సాగిస్తున్న పొంగులేటి శ్రీనన్న ప్రజా సేవలో అలుపెరుగని ప్రజల పక్షపాతి అని, ఎన్ని ఒడిదుడుకులు వచ్చిన మాటకు కట్టుబడే మనసు ఆయన తీరు నేటి యువతరానికి మార్గదర్శమన్నారు. ప్రజల నుండి పుట్టిన మహా నాయకుడని ఆయనని ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో ముందుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోట నాగయ్య, నర్సయ్య, ముస్కు వీరారెడ్డి, కొప్పుల శ్రీనివాసరెడ్డి, కపర్తల నరేష్, కొమరం శ్రీను, దేరంగుల రాంప్రసాద్, చెన్నూరి అంతయ్య, కందాల కృష్ణమూర్తి ,రణబోతుల రామిరెడ్డి, జెట్టి సాంబశివరావు ,శ్యామకూరి శంకరయ్య, కామిశెట్టి అంజయ్య, దాటశంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి



గుండాల, సూర్య (మేజర్న్యూస్)– డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే సిపిఐ శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో ఆ పార్టీ మండల జనరల్ బాడీ సమావేశం ఎస్కే షాహిద్ అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా వచ్చిన ఆయన మాట్లాడుతూ అఖిలభారత స్థాయిలో ఐదు లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ మహాసభకు కమ్యూనిస్టు పార్టీ జాతీయ నాయకులు అంతర్జాతీయ నాయకులు సుమారు 40దేశాల నుండి ఈ మీటింగ్లో పాల్గొంటున్నారని అన్నారు. గుండాల మండలం నుండి భారీగా కార్యకర్తలు కదలి బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గుండాల, ఆళ్లపల్లి మండల కార్యదర్శులు వాగబోయిన రమేష్, కొమరం హనుమంతు, ఇరు మండలాల సహాయ కార్యదర్శులు ఎస్కే రహీం, గద్దం శ్రీనివాస్, సమ్మయ్య, ఎస్కే సాహెబ్, కుమార్, బుచ్చయ్య, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఢీకొని ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు

–ముగ్గురికి తీవ్ర గాయాలు



ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– ఆర్టీసీ బస్సు ఢీకొని ముగ్గురికి తీవ్ర గాయాలైన సంఘటన మంగళవారం మండల కేంద్రంలో జరిగింది. వివరాల్లోకి వెళితే... రాఘవాపురం పంచాయతీ పరిధిలోని సీతానగరం గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై మర్కోడు తన కొడుకుకి వైద్యం నిమిత్తం వస్తుండగా ద్విచక్ర వాహనానికి బస్సు వెనుక భాగం తగలడంతో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. మర్కోడులోని క్లినిక్ తీసుకొచ్చి గాయలైన చోట ప్రథమ చికిత్స నిమిత్తం 108లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఎన్ఆర్ఐ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో భాజపా పార్టీలో భారీగా చేరికలు

-కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జిల్లా అధ్యక్షులుడ బైరెడ్డి ప్రభాకరరెడ్డి
-రానున్నకాలంలో తెలంగాణలో కాషాయజెండా ఎగురవేయడం ఖాయం భాజపా నేతలు గోపి, మురళీ, మోహన్ నాయక్





ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) -ఇల్లందు నియోజకవర్గ పరిధిలోని కామేపల్లి మండలానికి చెందిన ఎన్ఆర్ఐ ధరావత్ మోహన్ నాయక్ భారతీయ జనతా పార్టీ విధానాలకు ఆకర్షితులై పార్టీలో చేరారు. ఈ నేపథ్యంలో ఇల్లందు పట్టణంలోని గోవింద్ సెంటర్‌లోని పేన్షనర్స్ భవనంలో మంగళవారం భాజపా ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ బాలగాని గోపికృష్ణ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి భాజపా భద్రాద్రి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకరరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ మేరకు ధరావత్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో కామేపల్లి, ఇల్లందు మండలాల నుంచి దాదాపు 200మంది వరకు భాజపా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బైరెడ్డి, ఇల్లందు ముఖ్యనాయకులు గోపి, మురళీ, మోహన్ నాయక్‌లు మాట్లాడుతూ దేశంలో 18రాష్ట్రాల్లో భాజపా స్వతహాగా అధికారంలో ఉందని, మిగతా పాలు రాష్ట్రాల్లో మిత్రపక్షాల పొత్తుతో ప్రజారంజక పాలన సాగిస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మాయమాటలతో గద్దెనెక్కిన బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు స్వార్థ ప్రయోజనాలు తప్ప రాష్ట్ర ప్రజలకు చేసింది శూన్యమన్నారు. ఈ రెండు పార్టీలతో ప్రజలు విసుగు చెందారని భాజపాకు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని వారు తెలిపారు. తెలంగాణతో పాటు ఇల్లందు నియోజకవర్గంలో భాజపా బలపడటం సంతోషంగా ఉందని యువత భాజపాతో కలిసి పనిచేసేందుకు సంసిద్ధంగా ఉన్నారని, రానున్న కాలంలో తెలంగాణలో కాషాయ జెండా ఎగరడం ఖాయమని భాజపాతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ గోపి, బీజేవైఎం రాష్ట్ర నాయకులు మురళీకృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి దోమల మహేష్, పట్టణ, మండలపార్టీ అధ్యక్షురాలు సుచిత్ర పాసి, భట్టు రమేష్, ముఖ్యనాయకులు రామయ్య, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# సామాజిక తెలంగాణతోనే బడుగులకు న్యాయం

-రాష్ట్రాన్ని బీఆర్ఎస్ పదేళ్ల లూటీ చేస్తే కాంగ్రెస్ దాన్ని కొనసాగిస్తుంది
-రాష్ట్రీయ లోక్‌దళ్ రాష్ట్ర అధ్యక్షులు కపిలవాయి దిలీప్ కుమార్







కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- ఇటీవల కాలంలో బీసీల చైతన్యం పెల్లుబికి వచ్చిందని, అగ్ర వర్ణాల దోపిడీ పాలనను అంతం మొందించాలంటే బీసిలు ఎస్సీ, ఎస్టీ లతో జతకట్టి రాజ్యాధికారాన్ని సాధించాల్సిన అవసరం ఉందని రాష్ట్రీయ లోక్‌దళ్ రాష్ట్ర అధ్యక్షులు కపిలవాయి దిలీప్ కుమార్ పేర్కొన్నారు. సామజిక చైతన్య యాత్రలో భాగంగా మంగళవారం జరిగిన సమావేశంలో అయన మాట్లాడారు. జోనల్ సిస్టం తెలంగాణలో అవుతుందో లేదో తెలియదు కానీ సీఎం కుటుంబ సభ్యులు వారి అనుచరులు ఈ రాష్ట్రాన్ని జోనల్‌గా విభజించి భూదందాలకు, అక్రమాలకు పాల్పడుతున్నారన్నారని ఆరోపించారు. సింగరేణి సంస్థ లాభాల ఆపేక్షతో పర్యావరణానికి తీవ్ర నష్టాన్ని చేకూరుస్తుందని, తక్షణమే ఓపెన్ కాస్ట్ మైనింగ్ ఆపివేసి ఇప్పుడు అందుబాటులోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడి అండర్ గ్రౌండ్ మైనింగ్ మాత్రమే చేయాలన్నారు. సింగరేణి సంస్థలో విపరీతమైన అవినీతి దోపిడీ జరుగుతుందని, 49శాతం కేంద్ర వాటా ఉంది కాబట్టి నేరుగా సీబీఐతో దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. ఖమ్మం, కొత్తగూడెం, ఇల్లందు, మణుగూరులలో పూర్తి స్థాయిలో పోడు భూములకు పట్టాలు ఇవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 2 లక్షలఉద్యోగాలను సంవత్సరం లోపు భర్తీ చేస్తామని నిరుద్యోగులను వంచించిందన్నారు. తక్షణమే ఇచ్చిన హామీమేరకు ఉద్యోగాలను భర్తీ చేయాలని ఆర్ఎల్‌డీ తరుపున డిమాండ్ చేస్తున్నామని, నిరుద్యోగ బృతి కూడా పాత బకాయిలతో సహా చెల్లించాలని ఆర్ఎల్‌డీ డిమాండ్ చేస్తోందన్నారు. నిరుద్యోగులకు శిక్షణ ఇస్తామని ఆడంబరంగా ప్రారంభించిన స్కిల్ యూనివర్సిటీలో ఏడాదిన్నర గడిచిన ఒక బ్యాచ్ కి కూడా శిక్షణ ఇవ్వలేక పోయిందని ఏద్దేవా చేశారు. టీఆర్ఎల్‌డీ ఆధ్వర్యం లో నేషనల్ స్కిల్ మినిస్టర్ మరియు టీఆర్ఎల్‌డీ జాతీయ అధ్యక్షులు జయంత్ సింగ్ సహకారంతో ఖమ్మం, కొత్తగూడెం, నల్గొండ, వరంగల్ జిల్లా ప్రతీ రెండు నెలలకు ఒక సారి జాబ్ మేళాలు నిర్వహించి యువతకి శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. టీఆర్ఎల్‌డీ కి చెందిన "లక్ష్యం" యూట్యూబ్ ఛానల్ ను సబ్స్క్రయిబ్ చేసుకుంటే ఈజాబ్ మేళాల వివరాలన్నీ తెలుసుకోవచ్చన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను కూడా వంచించిందని, తులం బంగారం ఎటు పోయిందో, నెలకు రూ 2500 బృతి డబ్బులు ఎటుపోయాయో ఇప్పటి వరకు అర్థం కావటం లేదన్నారు. బుల్లెట్ వెంకన్న ఆధ్వర్యంలో టీఆర్ఎల్‌డీ కళా బృందం ప్రదర్శనలు నగర ప్రజానీకాన్ని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులతో పాటు టీఆర్ఎల్‌డీ నాయకులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యకులు కట్ట సతీష్ యాదాద్రి భువనగిరి అధ్యక్షులు బీరప్ప, ప్రధాన కార్యదర్శులు మడకం ప్రసాద్ దొర, నూనె భాస్కర్ రావు, రిషబ్ జైన్, నరసింహరావు, సుధాకర్, జీ.వి. రిషబ్, జైస తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు





ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామ నరసయ్య, కో ప్రచార కమిటీ అధ్యక్షులు వాసం శ్రీకాంత్ ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలువురు నాయకులు కార్యకర్తలు కేక్ మిఠాయిలు తినిపించుకొని శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగస్థులకు పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అత్యంత ప్రజాదరణ కలిగిన వ్యక్తిని చిన్న నుండి పెద్ద వయసు కలిగి వ్యక్తులు కూడా ఆప్యాయంగా అన్నా అని పిలిపించుకునే మంచి మనసున్న మంత్రి శ్రీనివాస్ రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పడిగ సమ్మయ్య, సీనియర్ నాయకులు అతహర్, మండల నాయకులు నరేడ్ల వెంకన్న, శ్రీనివాసరావు, పాయం సత్యనారాయణ,గొగ్గెల కాంతు,కరకపల్లి సుధాకర్, బుర్ర వెంకన్న, సుతారి కృష్ణ, శ్రీను, బూరుగడ్డ నాగేష్,కృష్ణ, వగలబోయిన సతీష్,గోగుల సతీష్,యూత్ అధ్యక్షులు వాసం శ్రీనాథ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు నులకతాటి శ్రీను, యువజన నాయకులు భరత్, సాయి, రాము, ప్రశాంత్, చంద్రబాబు,సంపత్,నాని కీసరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేటలో కారు దగ్ధం.. పార్కింగ్ చేసిన కారులో మంటలు..

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – పార్కింగ్ చేసిన కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగి కారు పూర్తిగా దగ్ధమైన సంఘటన మండల కేంద్రంలోని బాలాజీ నగర్ లో మంగళవారం జరిగింది. కారు యజమాని కారును ఇంటిముందు పార్కింగ్ చేస్తుండగా ఒక్కసారిగా కారు ఇంజన్ నుండి మంటలు రావడంతో కారు యజమాని అప్రమత్తమయ్యేలోపే కారు పూర్తిగా దగ్ధం అయిందని ఆయన రోదిస్తూ తెలిపాడు. మంటలు అదుపు చేసే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయిందని అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకునే లోపే కారు పూర్తిగా బూడిద అయిపోయిందని తెలిపారు. జనవాసాల మధ్య ఈ సంఘటన జరగటంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు.



# నవంబర్ 1నుండి 9 వరకు అమరవీరుల స్మారకోత్సవాలను జరుపండి

**సీపీఐ (యం-యల్ ) న్యూడెమోక్రసీ, గుండాల మండలకమిటీ పిలుపు**



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)- విప్లవోద్యమంలో అనేకమంది మెరికల్లాంటి విప్లవ యోధులు, విప్లవ కార్యకర్తలు నవంబర్ మాసంలోనే అమరులయ్యారని వారందరికీ సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ గుండాల మండలంకమిటీ విప్లవ జోహార్లు అర్పిస్తుందని సిపిఐ (ఎం-ఎల్ )న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు కొమరం సీతారాములు, మండల కార్యదర్శిఅరెం నరేష్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో అమరవీరుల వర్ధంతి సభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్క్సిజం-లేనినిజం- మావో ఆలోచన విధానం వెలుగులో పిడిత ప్రజల విముక్తి కొరకు భారత విప్లవోద్యమ నిర్మాణ క్రమంలో చంద్ర పుల్లారెడ్డి, చారు మంజుందర్, సత్యనారాయణసింగ్, దేవులపల్లి వెంకటేశ్వర్ రావు, తరిమెల నాగిరెడ్డి, కొల్లా వెంకయ్య, బత్తుల వెంకటేశ్వర్ రావు, చాగంటి, పొట్ల రామనర్సయ్య,జేసీఎస్, శ్రీపాద, మారోజు, రంగవల్లి, మధుసూదన్, విక్రమ్, ధర్మన్న, ఎల్లన్న, దొరన్న, బాటన్న,రవన్న, లింగన్న లాంటి అనేకమంది అమరులయ్యారు.నాటి వీర తెలంగాణ సాయుధ పోరాటం మొదలుకొని నగ్జల్బరీ, శ్రీకాకుళం,గోదారిలోయ ప్రతిఘటన పోరాటాలకు వారధిగా, నాయకులుగా అన్నిరకాల అండదండలందించి విప్లవాల ఖిల్లాగా పేరుగాంచిన ఉమ్మడి ఖమ్మంజిల్లాలో కాచినపల్లి అమరవీరులు, ఎల్లన్న, పగడాల వెంకన్న, మురళి, ఇసం పాపన్న, కొండన్నలతో పాటు అనేకమంది అమరులయ్యారని అన్నారు. వీరంతా తమకోసం కాకుండా పేద ప్రజల కోసం పోరాడినారని,దోపిడీ, పీడన,అసమానతలు రద్దుకావాలని కోరుకున్నారని,సామ్యవాదా పూదొటలో పరిమళాలు వెదజల్లిన వాళ్లని, మృత్యువంటే క్రూరమైనదని తెలిసి కూడా పోరాటంలోకి ఊరికి విప్లవ చైతన్యాన్ని ప్రదర్శించిన వారని అన్నారు. సారా వ్యతిరేక పోరాటం, జీతగాండ్ల సమ్మె,కూలీ రెట్ల పెంపుకోసం ప్రజలను కార్యోన్ముకులను చేసినవాళ్లు, భూస్వాములకు, దొరలకు, దోపిడీ దారుల ఆగడాలకు చరమగీతం పాడినోళ్ళని, దేశంలో కొనసాగుతున్న అర్ధ వలస-అర్ధ భూస్వామ్య దోపిడీ వ్యవస్థను కూకటి వేళ్ళతో సహ కూల్చివేయకుండా ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలు పరిస్కారం కావని భావించి ప్రజా విముక్తి కై పోరాడి అమరవీరులయ్యారన్నారు. వారిని స్మరిస్తూ జిల్లా వ్యాప్తంగా నవంబర్ 1 నుండి 9 వరకు అమరవీరుల స్మారకోత్సవాలను నిర్వహించాలని సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ గుండాల మండల కమిటీ, పార్టీ, విప్లవ శ్రేణులకు, ప్రజలకు పిలుపునిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పర్శిక రవి, యాసారపు వెంకన్న, గడ్డం లాలయ్య, ఇసం కృష్ణన్న, పెండకట్ల పెంటన్న, ఇసం మంగన్న, పాయం ఎల్లన్న, మానాల ఉపేందర్ ,బానోతులాలు, కల్తీ నరసింహారావు, గొగ్గల శ్రీను, పుణ్యం నరసయ్య, కుంజ నగేష్, పూణేం పొట్టయ్య ,బుఖ్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు వేడుకలు

**-కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్**

**-శుభాకాంక్షలు తెలుపుతూ బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే**





జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు వేడుకలను మంగళవారం జూలూరుపాడు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పొంగులేటి పుట్టినరోజు వేడుకలకు వైరా నియోజకవర్గ శాసనసభ్యులు రామదాసు నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి మంత్రి శ్రీనివాసరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మంత్రి పొంగులేటి ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఇలాంటి పుట్టినరోజులన మరెన్నో సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బైక్ ర్యాలీలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్, మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కంచర్ల హరీష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు లేళ్ళ గోపాల్ రెడ్డి, చౌడం నరసింహారావు, దుద్దుకూరి సుమంత్, వేల్పుల నరసింహారావు, సపావట్ నరేష్, మల్లెలనాగేశ్వరావు, రామిశెట్టి నాగేశ్వరావు, చావా వెంకట రామారావు,ఉసికెల నరసింహారావు, మోదుగు రామకృష్ణ, జగన్, కిషన్, లకావత్ రమేష్, గుగులోత్ రాందాస్, పోతురాజు నాగరాజు, అమృ నాయక్,షేక్ మహబూబ్, తోటశ్రీను, లక్ష్మినారాయణ, కొలిపాక వెంకటేశ్వర్లు, గుగులోతు ప్రియాంక, సుమలత, రోజా, లక్షి పాల్గొన్నారు.

## ముత్తినేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు





అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుటిన రోజు సందర్భంగా మండల కమిటీ కన్వీనర్ ముత్తినేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలో పలు ప్రాంతాలలో అశ్వాపురం, సీతారామపురం, గొల్లగూడెం, గొందిగూడెం, మల్లెలమడుగు, మొండికుంట, లిల్లిపాక బంజర్ ఆయా గ్రామాలలో ఘనంగా ఏర్పాట్లను చేశారు. అనంతరం తుళ్లూరి బ్రహ్మన్న బలగం మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత సీతారాంపురం గ్రామంలో మానవీయ వృద్ధుల ఆశ్రమం, మండల కేంద్రంలో మంచి కంటి నగర్ లో ఉన్నటువంటి హారిక రోషిని వృద్ధాశ్రమంలో కేకులు కట్ చేసి వృద్ధులకు, పాలు, బ్రెడ్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ మాజీ కోఆప్షన్ షరీఫ్ ఉద్దీన్, మండల కో ఆప్షన్ ఎస్ కే ఖదీర్, సంజీవరెడ్డి, బొబ్బల నాగేష్, దీపంగి వెంకటరమణ, పోడియం అనిల్ కుమార్, జనపాటి నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## స్కాలర్ షిప్స్ వెంటనే విడుదల చేయాలి

**-రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయండి**

మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)- పెండింగులో ఉన్న స్కాలర్ షిప్స్ వెంటనే చెల్లించాలని,ఈనెల 30వ తారీకున ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో జరగబోయే రాష్ట్రవ్యాప్త బంద్ విజయవంతం చేయాలని జిల్లా సహాయ కార్యదర్శి మాదాసు అఖిల్ కోరారు. విద్యార్థులకు బకాయిలు చెల్లించకపోవడం వల్ల విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, కాలేజీలలో విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వటానికి కాలేజీ యాజమాన్యాలు ఇబ్బందులకు గురి చేస్తున్నారని, వారి స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స మెంట్స్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మనోజ్,సాయి తేజ, శివ ,సిద్ధార్థ, యోగేష్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు

**-శివాలయంలో ప్రత్యేక పూజలు**

**-60 కేజీల భారీ కేక్ కట్ చేసిన కాంగ్రెస్ శ్రేణులు**



మణుగూరు ఆర్ సి,పినపాక,సూర్య (మేజర్ న్యూస్)-తెలంగాణా రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. మంగళవారం ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ లోని పార్టీ కార్యాలయంలో జరిగిన జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ అభిమానులు నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున హాజరయ్యారు. క్రాస్ రోడ్డు నుంచి సీతంపేట శివాలయానికి భారీ బైక్ ర్యాలీగా వెళ్లి ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా 60 కేజీల భారీ కేక్ కట్‌చేసి స్వీట్స్ పంపిణీ చేశారు.ఉమ్మడి జిల్లా అభివృద్ధి ప్రధాత పొంగులేటి శ్రీను నాయకత్వంలో ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా ఉంటుందని, ఆయన అడుగుజాడల్లోనే నడుస్తామ్మన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, ఉడుముల రవీందర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీటీసీ పోలిశెట్టి హరీష్, మాజీ సర్పంచులు తోలెం కళ్యాణి, కొర్సా కృష్ణంరాజు, వాగబోయిన చందర్ రావు, వంకా నర్సింహారావు, సింహాద్రి మనోజ్, నాయకులు కొమరం రాములు, సుంకర వెంకటరమణ,కస్తూరి లింగయ్య, మద్దెల సమ్మయ్య, బోడ రమేష్, సాగర్ రెడ్డి, ఆరె నవీన్, కోడెం రామ్ మోహన్, మధు, నవ్వతి శ్రీను, మల్లయ్య, హేమంత్, సాగి సురేష్, కొప్పుల వీరాస్వామి, సతీష్ చారీ, తాల్లూరి కాంతయ్య, వీరబాబు, కే బుచ్చి బాబు, మునిగల శేఖర్, గుట్టయ్య, తాటి సుజాత, విజయ, జంపయ్య, కళ్యాణం నాగేశ్వరరావు, గంజాయి చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.



# అనుమతులు తీసుకోవాల్సిందే

**-మున్సిపల్ కమిషనర్**

అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- అనుమతులు లేకుండా పార్టీ, కుల కార్యకలాపాలకు చెందిన పోస్టర్స్ అంటించిన, జెండాలు కట్టిన అనుమతులు తీసుకోవాల్సిందేనని అశ్వారావుపేట మున్సిపల్ కమిషనర్ బి .నాగరాజు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాజకీయ పార్టీ కుల సంఘాలకుచెందిన కార్యకలాపాల నిమిత్తం మున్సిపాలిటీలో ఎటువంటి అనుమతి లేకుండా పార్టీ, కులాలకి పోస్టర్లు, అంటించడం, జెండాలు కట్టడం, చెందిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే మున్సిపల్ చట్టం 2019 ప్రకారం చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు.



# నిర్వాసిత గ్రామాలపై దృష్టి సారించండి

-స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి.
-ప్రధాన రహదారి మరమ్మత్తులు చేపట్టాలి
-సిఎస్ఆర్ నిధులను ప్రభావిత గ్రామాల్లోనే వినియోగించాలి
-ఆర్. మధుసూదన్ రెడ్డి.





మణుగూరుఆర్సి,సూర్య(మేజర్‌న్యూస్)–బిటిపిఎస్, సిఎస్ఆర్ నిధులను బిటిపిఎస్ నిర్వాసిత గ్రామాల అభివృద్ధికి ఉపయోగించాలని, రోడ్లు, డ్రైనేజీలు, విద్య, వైద్యం, విద్యుత్తు, త్రాగునీరు తదితర మౌలిక సమస్యలను పరిష్కరించాలని, మణుగూరు నుండి బయ్యారం క్రాస్ రోడ్డు వరకు రోడ్డు మరమ్మత్తులు చేసి ప్రమాదాలు నివారించాలని, స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్‌రెడ్డి డిమాండ్ చేశారు.మంగళవారం పై సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా) ఆధ్వర్యంలో బిటిపిఎస్ గేట్ ముందు ధర్నా నిర్వహించి అనంతరం బిటిపిఎస్, సిఈ బిచ్చన్నకు వినతి పత్రం అందజేశారు. కోట్లాది రూపాయల బీటీపీఎస్, సిఎస్ఆర్ నిధులు వస్తున్నా.. నిర్వాసిత గ్రామాలలో సరైన మౌలిక సదుపాయాలు లేవన్నారు.ఒకప్పుడు పచ్చని పైరులతో, ప్రశాంత వాతావరణంలో ఉన్న నిర్వాసిత గ్రామాలు నేడు దుమ్ము,ధూళితో దర్శనమిస్తున్నాయన్నారు. వాతావరణం పర్యావరణ కాలుష్యం వలన ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారన్నారు. నిర్వాసిత గ్రామాల ప్రజలు ఇన్ని సమస్యలతో ఇబ్బంది పడుతున్నా.. నిర్వాసిత గ్రామాల అభివృద్ధి పట్ల ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారన్నారు. బిటిపిఎస్, సిఎస్ ఆర్ నిధి కింద సుమారు రూ 20 కోట్లను ఇప్పటివరకు చెల్లించారు. కానీ ఈ నిధులు నిర్వాసిత గ్రామాల అభివృద్ధికి ఉపయోగించకుండా దారి మళ్ళించడం వలన నిర్వాసిత గ్రామాలు అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు.అదేవిధంగా బీటీపీఎస్ నుండి మణుగూరు వరకు రోజు వందలాది బొగ్గు టిప్పర్లు తిరుగుతూ రోడ్డు గుంతల మయంగా, అస్తవ్యస్తంగా తయారై అనేక ప్రమాదాలు జరిగి ప్రజలు చనిపోతున్నారన్నారు. బి.టి.పి.ఎస్‌లో భూములు కోల్పోయిన తర్వాత భూములపై ఆధారపడి ఉపాధి పొందే వ్యవసాయ కూలీల ఉపాధి పోయిందన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి, సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారం పట్ల అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తే తమ పార్టీ ఆధ్వర్యంలో కలిసి వచ్చే అన్ని పార్టీలను, సంఘాలను కలుపుకొని ఆందోళన తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి గిరిజన సంఘం నాయకులు చిడెం నాగేశ్వరరావు, వజ్జాశ్యామ్, కాయంతిరుపతమ్మ సంఘీభావం తెలిపి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ (ప్రజాపంథా) నాయకులు కురసం రామకృష్ణ, ఇందారపు వెంకట నర్సయ్య, అలవాల సమ్మన్న, ముషిక లక్ష్మణ్, రావులపల్లి ప్రభాకర్, పి. సంజీవరెడ్డి, మిట్టపల్లి. రాజేందర్, ఎల్లు లక్ష్మయ్య, రామచంద్రు,లక్ష్మి, సరోజన, భవాని, వెంకటమ్మ, ప్రసాదు, సురేష్, శివ, మైబురెడ్డి, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## విప్పల గుంపులో హెల్త్ క్యాంప్



మణుగూరు ఆర్సి,సూర్య (మేజర్‌న్యూస్)– ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మణుగూరు పరిధిలోని వలస ఆదివాసి గిరిజన గ్రామమైన విప్పల గుంపులో మంగళవారం హెల్త్ క్యాంప్ నిర్వహించారు.షుగర్, బీపీ పరీక్షలు చేసి మందులు అందజేశారు.అనంతరం గ్రామంలో ప్రతి ఇంటిని సందర్శించి, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలు లేకుండా చేసుకోవాలని, లార్వా ఉన్న కంటైనర్లు తొలగించారు. జ్వర పీడితుల నుండి రక్త నమూనాలను సేకరించారు. హెల్త్ అసిస్టెంట్ రాంప్రసాద్, కృష్ణ, సుజాత, కౌసల్య, ఎంఎల్‌హెచ్ పి ప్రియా భారతి , ఆశా కార్యకర్త పద్మ పాల్గొన్నారు.

## కేటీపీస్- 5, 6 దశలలో విజిలెన్స్ అవేర్నెస్ వీక్ నిఘా అవగాహనా వారోత్సవాలు".



పాల్వంచ,సూర్య (మేజర్‌న్యూస్)– పాల్వంచలో కేటీపీస్ 5,6 దశల చీఫ్ ఇంజనీర్ ఎం ప్రభాకర రావు ఆధ్వర్యంలోకేటీపీస్ –5, 6 దశలలో "నిఘా అవగాహనా వారోత్సవాలలో భాగంగా అవగాహనా ర్యాలీ నిర్వహించటం జరిగినది. అనంతరం ఎంసీఆర్ హాల్ లో ఎంప్లాయిస్ తో సమావేశం నిర్వహించి...విజిలెన్సు అవర్ షేర్డ్ రెస్పాన్సిబిలిటీ అనే నినాదంతో అవినీతి, లంచగొండి తనం నిర్మూలించటం పై అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ చేయించటం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ప్రభాకర రావు మాట్లాడుతూ ఉద్యోగులందరూ నిజాయితీ గా, అవినీతి రహితంగా పనిచేసి దేశం, సంస్థ అభివృద్ధిలో భాగ స్వాములవ్వాలని, దేశం అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరు లంచగొండి తనానికి వ్యతిరేకంగా పోరాడాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈ లు బి.శివరామి రెడ్డి, పి.కృష్ణ, డివై.సి.సి.ఏ పి.రామారావు, విజిలెన్సు డీస్పీ రమేష్, డిఈ సేఫ్టీ సమ్మయ్య, ఏడిఈ లు వెంకటేశ్వర్లు, నాగయ్య, సీనియర్ ఇంజనీర్ల, కార్మిక సంఘాల ప్రతినిధులు అలాగే ఇంజనీర్లు, కార్మికులు, అధికారులు, ఆర్టిసన్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీపీఐ శతాబ్ది ముగింపు ఉత్సవాలకు భారీగా తరలి రండి.

-డిసెంబర్ 26న ఖమ్మం ఎరుపెక్కాలి.
-సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం.
- ముగింపు ఉత్సవాల విస్తృత ప్రచారం నిర్వహించిన సీపీఐ నాయకులు.



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను డిసెంబరు 26న ఖమ్మంలో పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్లు,ఈ సభను సిపిఐ శ్రేణులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం పిలుపునిచ్చారు. మండలంలోని పలు గ్రామాల్లో శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను విజయవంతం చేయాలని కోరుతూ ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముత్యాల విశ్వనాథం కమ్యూనిస్టు పార్టీ డిసెంబర్ 26, 1925 సంవత్సరంలో ఉత్తరప్రదేశ్లోని కాన్పూ ర్లో ప్రారంభించడం జరిగిందన్నారు. కమ్యూనిస్టు పార్టీ నిర్భంధంలో పుట్టి పెరిగిన పార్టీ అని అన్నారు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా భారతదేశంలో సంపూర్ణ స్వాతంత్రం రావాలని పిలుపునిచ్చినటువంటి ఏకైకపార్టీ కమ్యూనిస్టు పార్టీ అన్నారు.దేశవ్యాప్తంగా కష్టజీవులు, శ్రమజీ వులు తరపున నిలబడినటువంటి పార్టీ అని తెలిపారు. డిసెంబర్ 26న ఖమ్మం నగరంలో శతాబ్ది ఉత్సవాల ముగింపు బహిరంగ సభ 5 లక్షల మందితో నిర్వహించబోతున్నట్లు ఈఉత్సవాలకు రాష్ట్ర నాయకులతోపాటు, జాతీయ, ఇతర దేశ నాయకులు పాల్గొని ప్రసంగించనున్నట్లు తెలిపారు. ఈ ముగింపు బహిరంగ సభకు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఇట్టి వెంకట్రావు నిమ్మల రాంబాబు, సిపిఐ మండల నాయకులు సుంకర రంగారావు, సఫావట్ వెంకటరమణ, లావు డియ చందులాల్, బానోత్ వినోద్, ధర్మసోత్ సీతారాం,తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ వికెఎస్ యూనియన్ ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి జన్మదినోత్సవ వేడుకలు .



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– కేటీపీస్ టిఆర్‌వికెఎస్ ప్రాంతీయ కార్యాలయంలో రాష్ట్ర రెవెన్యూ మరియు సమాచార ప్రసారాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల రమేష్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనముగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసిస్టెంట్ సెక్రటరీ సందుపట్ల శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు దెంచనాల రాంబాబు, పాశం రవిబాబు, జెన్కో కార్యదర్శి ముత్యాల రాంబాబు, జెన్కో అడిషనల్ సెక్రటరీ రాసురి శ్రీనివాస్, కేటీపీస్ 5,6 దశల అధ్యక్ష, కార్యదర్శులు కురిమెళ్ళ రవికుమార్, ఎండి సుభాని, ట్రెజరర్ పి విజయశంకర్, కేటీపీస్ 7వ దశ రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కాలువ రవికుమార్ యాదవ్, వైటీపిఎస్ రీజనల్ అధ్యక్ష, కార్యదర్శులు మల్లెల వీరనారాయణ, నాదేళ్ల రవికుమార్, జెన్కో అసిస్టెంట్ సెక్రటరీస్ తుర్లకుంట సత్యం, తోట అనిల్, ఎండీ అమీన్, బొల్లి వెంకటరమణ, సల్లం పరమేష్, ఎస్‌కే మాల్సూర్, పి బిక్షపతి, కేటీపీస్ 5,6 దశల బ్రాంచ్ అధ్యక్షులు మహేందర్, ఖమ్మం శీను, సారయ్య, రీజనల్ మరియు బ్రాంచ్ నాయకులు దుంపటి శ్రీను సత్యం ,కృష్ణయ్య, రవీంద్ర కరుణకుమార్, సాయి శ్రీనివాస్ ,అరుణ్ కుమార్ ,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన నిత్య అన్నదాన కార్యక్రమం

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– పాల్వంచలో ప్రసిద్ధిగాంచిన అయ్యప్ప స్వామి దేవస్థానంలో దీక్ష తీసుకున్న అయ్యప్ప స్వాములకు, నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు మాధవన్ నంభూతిరి పూజలు జరిపి మంగళవారం ఘనంగా ప్రారంభించారు. దేవస్థాన ట్రస్ట్ సభ్యులు, కమిటీ సభ్యులు మాట్లాడుతూ కార్తీక మాసంలో ఎంతో పవిత్రమైన ఈ అన్నదాన కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా ప్రతిరోజు దాదాపు 400 మంది నుండి 600 మందికి పైగా దాతల సహకారంతో అన్న ప్రసాద వితరణ చేస్తున్నట్లుగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్, కమిటీ సభ్యులు కొత్వాల శ్రీనివాసరావు, మిడిద సంతోష్ గౌడ్, మిరియాల కమలాకర్, కనగాల రాంబాబు, బెతంశెట్టి వెంకట్, బోగిని శ్రీను, గుండు రాజు, చారి,నాగేందర్ ,విజయ్,రాము, భూషణం, రమేష్, నరేష్ గౌడ్, ప్రసాద్, అన్నదాన కార్యక్రమ నిర్వాహకులు బి.శ్రీనివాస్ గురుస్వామి పాల్గొన్నారు.



# కుమ్మర సంఘం మండల కన్వీనర్ గా సీనియర్ పాత్రికేయుడు గంగాధర శ్రీనివాసరావు..





దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం మండల కన్వీనర్ గా సీనియర్ పాత్రికేయుడు గంగాధర శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈ క్రమంలోనే టీకేఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు బాడిశ శంకర్రావు అధ్యక్షతన జిల్లాలోని పాల్వంచ పట్టణంలో సోమవారం సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించారు. జరిగిన సమావేశానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండలు వెంకటేశ్వరరావు, మహిళా మండలి రాష్ట్ర అధ్యక్షురాలు మల్లెల ఉషారాణి, ముఖ్య అతిథులుగా విచ్చేసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలోని 23 మండలాలకు కన్వీనర్లను, కో కన్వీనర్ లను ఈ సమావేశంలోనే నియమించబడుతుందని ఆయన తెలిపారు. ఈ దిశలోనే దమ్మపేట మండలానికి చెందిన సీనియర్ పాత్రికేయులు గంగాధర శ్రీనివాసరావును కుమ్మర సంఘం కన్వీనర్గా, కో కన్వీనర్గా ఖమ్మంపాటి వెంకటేశ్వరావు లను సభా ముఖంగా నియమించారు. అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన మండల అధ్యక్షులు గంగాధర్ మాట్లాడుతూ తనపై ఉంచిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించి సంఘాన్ని ఏకతాటిపై నడపటానికి తన వంతు కృషి చేస్తానని ఆయన సభాముఖంగా తెలిపారు. అంతేకాకుండా మండలంలో ఉన్న ప్రతి గ్రామంలో గ్రామ కుల సంఘాలను ఏర్పాటు చేసి సంఘం ఎదుగుదలకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు సీనియర్ పాత్రికేయుడు గంగాధర శ్రీనివాసరావును మండల కన్వీనర్ గా నియమించడం పట్ల స్థానిక పాత్రికేయులు, పలు రాజకీయ నాయకులు, మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## నేడు ఇరవెండిలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం

బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)–బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హా స్పిటల్, రీసెర్చి ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్టు సౌజన్యంతో ఈ నెల 29న బూర్గంపాడు మండలం ఇరవెండిలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహించనున్నామని తాళ్లూరి చారి టబుల్ ట్రస్టు డైరెక్టర్, ఇరవెండి మాజీ ఎంపీటీ సీ సభ్యుడు వల్లూరిపల్లి వంశీకృష్ణ తెలిపారు. అత్యాధునిక వైద్యపరికరాలతో నిపుణులైన వైద్యబృందంతో ఉచితంగా స్క్రీనింగ్ పరీక్షలు చేయబడునని ఆయన పేర్కొన్నారు. ఇరవెండి పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఇర వెండి గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ఈ శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు. ఉదయం 9 గంటలకు నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు ఈ శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు

**–ఆస్పత్రిలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ**



బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) – రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జన్మదిన పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన బూర్గం పాడు లో జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా కేకులు కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా బూర్గంపాడులోని ప్రభుత్వ ఆసుపత్రిలోగల రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రె స్ పార్టీ టౌన్ అధ్యక్షులు మందా నాగరాజు, మాజీ ఎంపీపీ కైపు రోషి రెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ జెడ్పి టిసి బట్టా విజయ గాంధీ, కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ భజన సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కైపు శ్రీనివాసరెడ్డి, భజన ప్రసాద్, పాషా, ఎస్.కె చోటే, యువ జన కాంగ్రెస్ మండ ల అధ్యక్షులు నిమ్మల హరీష్ యాదవ్ , కాంగ్రె స్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయంలో ఎస్.ఐ.ఆర్.పరిశీలించిన ఐటీడీఏ పీవో బి రాహుల్.



అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)– మండల తహసిల్దార్ కార్యాలయాన్ని మంగళవారం ఆకస్మికంగా పరిశీలించిన భద్రాచలం ఐటిడిఏ పిఓ పి బి.రాహుల్. కార్యాలయంలో బిఎల్ఓ లు నిర్వహిస్తున్న స్పెషల్ ఇన్ సెంటల్ ఓటర్ల జాబితాను పరిశీలించారు. అనంతరం తహసిల్దార్ మణిధర్నిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. భారత ఎన్నికల సంఘం నిర్వహించిన స్పెషల్ ఇన్ సెంటల్ రివిజన్ ని సమగ్రంగా నిర్వహించాలని ఆయన అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఈ జాబితాను నాలుగు విభాగాలుగా ఏర్పాటు చేసిందని, ఏబిసిడి వారిగా వీటిని పరిశీలించిన అనంతరం జాబితాను తయారు చేయాలని ఆయన అన్నారు. 2002 నుండి 2025 సంవత్సరంలో నమోదైన ఓటర్లజాబితా ప్రకారం. ఈ ప్రక్రియ ద్వారా నకిలీ ఓటర్లను గుర్తింపుతో పాటు, ఓటర్ల జాబితాలో ఎటువంటి అవకతవకులు జరగకుండా, అదేవిధంగా దేశంలో ఏ ప్రాంతంలోనైనా ఒకే వ్యక్తికి రెండు ఓట్లను కలిగి ఉండకుండా దీని ద్వారా పూర్తిగా రద్దవుతుందని ఆయన అన్నారు. బి ఎల్ వోలు సర్వేను వేగంగా నిర్వహించి సకాలంలో ఎస్ ఐఆర్ నివేదిక ఇవ్వాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ అనూష, ఆర్ఐ లీలావతి, యుడిసి కనక లక్ష్మి, జిపిఓ లు లక్ష్మణ్, చంటి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా మంత్రిపొంగులేటి జన్మదిన వేడుకలు.

అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)– మండల లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య ఘనంగా నిర్వహించారు. అనంతరం స్థానిక ఆరిఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమంలో వృద్ధులకు పాలు, పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేస్తూ పలు సామాజిక సేవాకార్యక్రమాలకు శ్రీకారంచుట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, బట్టా సత్యనారాయణ, తుక్కాని మధుసూదన్ రెడ్డి ఎస్సీ, ఎస్టీ ,బీసీ ,మైనార్టీ సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## దమ్మపేట మండలంలోని పాన్ షాప్ లపై పోలీసుల ఆకస్మిక తనిఖీలు



దమ్మపేట,సూర్య (మెజా న్యూస్)– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు దమ్మపేట మండలంలోని పలు పాన్ షాప్ లపై పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేసి, నిషేధిత మత్తు పదార్థాలు విక్రయించరాదు అని హెచ్చరించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలును చాక్లెట్ రూపంలో కానీ, సిగరెట్ రూపంలో కానీ విక్రయించినట్టయితే పోలీస్ వారికి సమాచారం అందించవలసిందిగా ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఇట్టి కార్యక్రమంలో దమ్మపేట ఎస్సై లు బాలస్వామి, రాఘవయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

## గురిజాల ఆధ్వర్యంలో..పొంగులేటి పుట్టినరోజు వేడుకలు

**–కేక్ కట్ చేసిన అక్షర మహిళా మండలి సభ్యులు**



మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)– మణుగూరు కాంగ్రెస్ పార్టీ రేణుక చౌదరి క్యాంపు కార్యాలయంలో జిల్లా కాగ్రెస్ పార్టీ నాయకులు గురిజాల గోపి ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు కేక్ కట్ చేసి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ సీనియర్ మహిళా నాయకురాలు ఎండి షబానా ,బొడ్డు సౌజన్య ,కోరి శ్యామల, దేరంగుల సుజాత , రెడ్డి బోయిన రేణుక, కన్నాపురం వసంత, కన్నాపురం శైలజ, సౌజన్య డాకూరి, బాడిశ పార్వతి ,షరీఫ్, మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాయీ బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడిగా కడియాల సత్యనారాయణ

**–ఏకగ్రీవంగా ఎన్నుకున్న మండలాల అధ్యక్షులు,కార్యదర్శులు**



జూలూరుపాడు,సూర్య(మేజర్న్యూస్)– నాయి బ్రాహ్మణ సేవా సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా కడియాల సత్యనారాయణ రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సుజాతనగర్ లోని సిపిఎం కార్యాలయంలో మంగళవారం జరిగిన జిల్లా అధ్యక్ష ఎన్నికలో భద్రాద్రి జిల్లాలోని వివిధ మండలాల నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు సత్యనారాయణ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన సత్యనారాయణ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ సంఘం అభివృద్ధికి, నాయి బ్రాహ్మణ సేవా వృత్తిని ఎంచుకున్న వారి అభివృద్ధికి సహకరిస్తానని పేర్కొన్నారు. తనపై నమ్మకంతో ఎన్నికకు సహకరించి మద్దతు తెలిపిన సంఘ రాష్ట్ర,జిల్లా నాయకులు,మండల అధ్యక్షులకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర,జిల్లా నాయకులు, మండల నాయకులు, మహిళా సభ్యులు పాల్గొన్నారు.



# సింగరేణి కొత్తగూడెం ఏరియాలో ఘనంగా మంత్రి పొంగులేటి పుట్టినరోజు వేడుకలు





**– అన్నదానం, ప్రత్యేక పూజలు చేసిన ఐఎన్టియుసి నాయకులు, వైస్ ప్రెసిడెంట్ రజాక్**

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్ ) – తెలంగాణ రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మంగళవారం ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ అధ్యక్షతన, ఫిట్ కార్యదర్శుల ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా సత్తుపల్లిలోని జే.వి.ఆర్, ఓ.సి.పి, కిష్టారం, ఓ.సి.పి, వి.కే ఓ.సి.పి.యం, పీ.వీ.కే, 5బి షాఫ్ట్‌లో, స్టోర్స్, ఏరియా వర్క్ షాప్, సివిల్ డిపార్ట్మెంట్,ఎస్ అండ్ పి.సి, జి.ఎం ఆఫీస్, మైన్స్ రిస్క్యూ స్టేషన్ ఆఫీస్ లో స్వీట్స్ పంచి, కేక్ కట్ చేయడం, మొక్కలు నాటడం, అలాగే గుడిలో అర్చన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం హెడ్ ఆఫీస్ ఏరియాలో జ్యోతి అనాధ



వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రామవరంలో కేక్ కటింగ్, మొక్కలు నాటడం, 3ఇంక్లైన్‌లో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం రజాక్ మాట్లాడుతూ పొంగులేటి కార్మికుల పక్షపాతి అని, కార్మికులకు, ప్రజలకు ఏ ఇబ్బంది అయినా నేనున్నానంటూ వారికి ఆదరభిమానాలు చూపిస్తూ కష్టసుఖాల్లో ఒక పెద్దన్న పాత్ర పోషిస్తూ అందరికీ ఆదర్శ ప్రాయంగా ఉన్నారని కొనియాడారు. పొంగులేటి అష్టైశ్వర్యాలు, ఆరోగ్యంతో నిండా నూరేళ్లు జీవించాలని రానున్న రోజుల్లో ఉన్నత పదవులు అధిరోహించాలని, వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ బుటిక రాజేశ్వరరావు, చీఫ్ ఆర్గనైజ్ సెక్రెటరీ ఎస్కే.గౌస్, ఫిట్ కార్యదర్శిలు గోపు కుమార్ స్వామి, చిలక రాజయ్య, ఎం.డి.సత్తార్ పాష, ఈ.మోహన్ రెడ్డి, ఎన్.రామారావు, జి.బాలాజీ, పోగుల నాగేశ్వరావు, డి.శంకర్ బాబు, కే.నట్రాజ్, మల్లికార్జున్, సిహెచ్.సాగర్, బ్రాంచ్ నాయకులు సకినాల సమ్మయ్య, తీగల క్రాంతి కుమార్, కాసర్ల సమ్మయ్య, సీతారామరాజు, విప్లవ రెడ్డి, పోశం శ్రీనివాస్, మల్లారపు కొమురయ్య, మెంగని అశోక్, ఐమన్స్, జల్లి కిరణ్, భాను కమల్, కే.కుమార్, సాంబశివరావు, రాధాకృష్ణ, బి.వెంకటస్వామి, నాయకులు శంకర్, దుర్గా సింగ్, హనుక్ రాజ్, త్రిపాటి, నాగమోహన్, వెజ్జల శ్రీనివాస్, జె.రాజేశ్వరావు, బల్బుల కృష్ణ,కొలుగురి శ్రీనివాస్, కే.వెంకటస్వామి, నాగేందర్, విజయ్, లెనిన్ బాబు, శ్రీధర్, సంపత్, సురేష్, వినయ్, రామాచారి సాయి సందీప్, నరేష్, ఐఎన్టియుసి సెంట్రల్ కమిటీ నాయకులు, బ్రాంచ్ నాయకులు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు, ఆల్ కమిటీ మెంబర్స్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ధ్యాన శిక్షణ కార్యక్రమం ప్రారంభం

**–ధ్యానంతోనే మానసిక ప్రశాంతత**



మణుగూరు ఆర్‌సి,సూర్య (మేజర్‌న్యూస్)– సింగరేణి కాలరీస్ కంపెనీ మణుగూరు ఏరియా ఆధ్వర్యంలో ఇల్లందు క్లబ్ లో హార్ట్ ఫుల్నెస్ సంస్థ, శ్రీ రామచంద్ర మిషన్ సంయుక్తంగా “మూడు రోజుల ఉచిత ధ్యాన శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం మణుగూరు ఏరియా సేవా అధ్యక్షురాలు దుర్గం సుమతి రాంచందర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మణుగూరు ఏరియాలోని సింగరేణి అధికారులు మరియు వారి కుటుంబ సభ్యుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని,మానసిక ప్రశాంతతను పెంపొందించడం లక్ష్యంగా ప్రారంభించబడిందని..మూడు రోజులపాటు జరిగే ఈ ఉచిత ధ్యాన శిక్షణలో హారటుల్నెస్ మరియు యోగ శిక్షకులు ధ్యానం యొక్క మౌలిక సూత్రాలు,మనస్సు స్థితిని సమతుల్యంగా ఉంచుకునే పద్ధతులు, ఒత్తిడి నివారణా పద్ధతులు, మరియు రోజువారీ జీవితంలో ధ్యానం ద్వారా కలిగే మానసిక శాంతి గురించి లోతైన అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో హారట్ఫుల్నెస్ ధ్యాన శిక్షకులు శరీరంలోని శక్తి కేంద్రములు (చక్రాలు), శ్వాస నియంత్రణ, ధ్యాన భంగిమలు మరియు మనోనియంత్రణ పద్ధతుల గురించి ప్రత్యక్ష ప్రదర్శనతో వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు ధ్యానం ద్వారా వ్యక్తిగత వికాసం, ఆత్మబలం, ఆత్మవిశ్వాసం, సేవా భావం మరియు సామాజిక సద్వ్యవహారం పెంపొందించుకోవడం వంటి విషయాల పట్ల అవగాహన పొందడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా సింగరేణి అధికారులు, వారి కుటుంబ సభ్యులు హార్ట్ ఫుల్నెస్ ధ్యానం పట్ల విశేష ఆసక్తి వ్యక్తం చేశారు. అనంతరం సేవా అధ్యకురాలు దుర్గం సుమతి రామచందర్ మాట్లాడుతూ హార్ట్ ఫుల్నెస్ ధ్యానం ప్రాముఖ్యతను వివరించారు. ‘ధ్యానం అనేది మనసును ప్రశాంతంగా ఉంటే శాస్త్రం మాత్రమే కాకుండా, అంతర్గత శక్తులను మేల్కొలిపే ఒక ఆత్మీయ సాధన. ప్రతి మనిషి తన దినచర్యలో కొన్ని నిమిషాలు ద్యానానికి కేటాయిస్తే, జీవితం సులభంగా, సంతోషంగా మారుతుంది” అని తెలిపారు. అలాగే ఎస్వోటూ జిఎం బి. శ్రీనివాస్ చారి, ఇల్లందు క్లబ్ కమిటీ సభ్యులు కవిత శ్రీనివాస్ చారి , హార్టుల్నెస్ సభ్యులు, యోగ శిక్షకులు బి. బాలకృష్ణ , యం. శ్రీలక్ష్మి, ఐ.ధనలక్ష్మి, శ్రీ శ్రీనివాస్ రెడ్డి, అలాగే హార్ట్ ఫుల్నెస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేటకు బస్సులు నడపండి..

**– డిఎంకు వినతి పత్రాన్ని అందించిన గ్రామస్తులు..**



దమ్మపేట,సూర్య(మేజర్‌న్యూస్)– మండల కేంద్రంలో బస్టాండ్ నిర్మాణం చేపట్టి 40 సంవత్సరాలు గడుస్తున్న బస్సులు దమ్మపేటకు రావడం లేదని బస్సు సర్వీసులను మండల కేంద్రానికి వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని సత్తుపల్లి డిపో మేనేజర్ సునీతకు గ్రామస్తులు వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామస్తులు ఈ క్రమంలోని దమ్మపేట నుండి దూరప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు మందలపల్లి బస్టాండ్ వరకు వెళ్లి బస్సులను ఎక్కాల్సి వస్తుందని ఈ దిశలోనే మండల ప్రయాణికులను దృష్టిలో ఉంచుకొని దమ్మపేట కు బస్ సర్వీసులను వచ్చే విధంగా కృషి చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

# మణుగూరులో పొంగులేటి జన్మదిన వేడుకలు

**–పట్టణంలో భారీ బైక్ ర్యాలీ**

**–రోగులకు పాలు పండ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం**



మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)– రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలలో భాగంగా స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంగళవారం క్యాంపు కార్యాలయంలో భారీ కేక్ కట్ చేసి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం సురక్ష బస్టాండ్ మీదుగా వంద పడకల హాస్పిటల్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మండల కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున మోటార్ సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు. వంద పడకల ఆస్పత్రిలోని రోగులకు పాలు, పండ్లు అందించారు. నాణ్యమైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ , కాటబోయిన నాగేశ్వరరావు, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మహిళా అధ్యక్షురాలు సౌజన్య, పినపాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఐతనబోయిన సతీష్, టీపీసీసీ మెంబర్ తాళ్లూరి చక్రవర్తి, బూర్గంపాడు మండల నాయకులు ఇంగువ రమేష్, రామి రెడ్డి, గాండ్ల సురేష్, పాల్వంచ రాములు, గుండగాని నాగేశ్వరరావు, కుర్రం రవి, మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, అనుబంధ సంఘాల నాయకులు,మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి విద్యార్థికి చదువుతోనే భవిష్యత్తు అనే సందేశం చేరేలా చేయాలి

**-జూనియర్ కళాశాలల అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి.**
**-అడ్మిషన్లు,ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ప్రత్యేక చర్యలు అవసరం**
**-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**
**-జిల్లాలో జూనియర్ కళాశాలల అభివృద్ధి పై సమీక్ష**





కొత్తగూడెం సూర్య (మేజర్ న్యూస్)- జిల్లాలో జూనియర్ కళాశాలల అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై, కళాశాలల్లో చేరికలు, ఉత్తీర్ణత శాతం, అవసరమైన మౌలిక సదుపాయాలపై జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రిన్సిపాల్‌లు, ఇంజనీరింగ్ అధికారులతో మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించగా, తరగతి గదులు, లీకేజీ నివారణ, విద్యుతీకరణ, త్రాగునీటి సదుపాయాలు, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలను సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి కళాశాల ప్రిన్సిపాల్ నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా పాటిస్తూ పనులను పర్యవేక్షించాలన్నారు. విద్యుతీకరణ పనులు అన్ని డిజిటల్ తరగతుల నిర్వహణకు అనుగుణంగా చేయాలని సూచించారు.కళాశాలల్లో అడ్మిషన్లు పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా అశ్వారావుపేట, చర్ల, పినపాక, దుమ్ముగూడెం కళాశాలల్లో చేరికలు తగ్గడానికి గల కారణాలను ప్రిన్సిపాల్‌లను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో పదవ తరగతి విద్యార్థులకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ఉపాధ్యాయుల నాణ్యత, ఉచిత విద్యా వాతావరణం గురించి అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలల్లో అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని, ఈ విషయాన్ని గ్రామస్థాయిలో విద్యార్థులు, తల్లిదండ్రులకు తెలియజేసే బాధ్యత అందరి మీద ఉందన్నారు. మహిళా సమాఖ్య సభ్యులు, సీసీ కోఆర్డినేటర్లు, ఏటీఎంలు, మహిళా సంఘాల సభ్యులు ద్వారా "చదువుతోనే భవిష్యత్తు నిర్మాణం సాధ్యమవుతుంది" అనే సందేశాన్ని ప్రతి విద్యార్థికి చేరేలా చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.కళాశాలల ప్రిన్సిపాల్‌లు విద్యార్థుల హాజరు, బోధనా ప్రమాణాలు, పరీక్షా ఫలితాలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్‌లు కళాశాలలకు బస్సు సౌకర్యం కల్పిస్తే విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని సూచించగా, కలెక్టర్ బస్సు సౌకర్యం కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.జిల్లాలోని అన్ని జూనియర్ కళాశాలల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల ఆధారంగా కళాశాలలకు ర్యాంకులు ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి ప్రిన్సిపాల్ తమ కళాశాలను అన్ని విభాగాల్లో అభివృద్ధి దిశగా నడిపేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.జిల్లాలోని ప్రతి కళాశాల ఉత్తీర్ణత శాతాన్ని పరిశీలించి, తక్కువ ఫలితాలు నమోదైన కళాశాలల కారణాలను విశ్లేషించారు. ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు.అన్ని జూనియర్ కళాశాలలో 15 రోజుల్లోగా యూడీసీ పోర్టల్, ఎఫ్.ఆర్.ఎస్. రిజిస్ట్రేషన్ ప్రక్రియలను పూర్తి చేయాలని, విద్యార్థుల ఆధార్ సవరణలు, నవీకరణల కోసం కళాశాలలో ఆధార్ క్యాంపులు నిర్వహించాలనీ కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లాలోని అన్ని జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్ లు, ఇంజనీరింగ్ శాఖ సిబ్బంది, విద్యాశాఖ కోఆర్డినేటర్ సతీష్, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ అథ్లెట్ భాగం నారాయణను పరామర్శించిన కూనంనేని



చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండలంలోని గ్రామపంచాయతీ పరిధిలోగల రాంనగర్ సిపిఐ పార్టీ నాయకుడు భాగం మహేశ్వరావు తండ్రి, సీనియర్ అథ్లెటిక్ క్రీడాకారుడు భాగం నారాయణ ఆరోగ్యం బాగాలేదని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తెలుసుకుని మంగళవారం వారి ఇంటి వద్దకు వెళ్లి వారిని పరామర్శించారు.భాగం నారాయణ సీనియర్ క్రీడాకారుడు అథ్లెటిక్స్ విభాగం నందు వాకింగ్ లో అంతర్జాతీయ స్థాయిలో మన ఇండియా తరుపున చైనాలో జరిగిన వాకింగ్ కంపిటేషన్ నందు రెండో స్థానం సాధించడం జరిగినది.రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయిలో మరెన్నో విజయాలు సాధించడం జరిగింది. కూనంనేని వారితో కొంత సమయం మాట్లాడి నారాయణ ఆరోగ్య పరిస్థితి అన్నిటిని వారి కుటుంబ సభ్యుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే తో పాటు సిపిఐ పార్టీ జాతీయ సమిత సభ్యులు భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్. కె సాబీర్ పాషా,జిల్లా కార్యవర్గ సభ్యులు వాసిరెడ్డి మురళి,జిల్లా కార్యవర్గ సభ్యులు శాలిగంటి శ్రీనివాస్,ఎన్. కె నగర్ మాజీ ఉపసర్పంచ్ యాంగ్ర మహేష్ ,సిపిఐ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఎండీ బాబ్జి, ఏఐవైఎఫ్ నాయకులు కోడూరి నగేష్,సిపిఐ నాయకులు భాగం అప్పారావు,భాగం మాధవ రావు,భాగం కృష్ణ,పోదెల ఎలాద్రి,సల్ల వేణు,హలీం, వెంకట్, షాఫీ, కృష్ణ, పాపారావు, జగన్, పురుషోత్తం,తాళ్లూరి మణిదీప్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# నిబద్ధత ఉన్న సేవకుడు, సంకల్పం ఉన్న నాయకుడు..

**-ఘనంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు..**

కరకగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- మండల కేంద్రంలోనీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర సమాచార రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో మండల అధ్యక్షులు సయ్యద్ ఇగ్బాల్ హుస్సేన్, మాజీ సర్పంచ్, నియోజకవర్గ నాయకులు పోలేబోయిన శ్రీవాణి తిరుపతయ్య బాణాసంచ కాల్చి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, సిబ్బందికి పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి.పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సుఖ సంతోషాలతో ఉండి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటు, పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు మరింత సేవలందించాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సీనియర్ నాయకులు,కార్యకర్తలు, మహిళలు, యువకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు...



# వృత్తి నైపుణ్యాన్ని పెంచుకొని ఉపాధిని మెరుగుపర్చుకోవాలి

**-మోటార్ మెకానిక్ యూనియన్ సమావేశంలో సాబీర్ పాషా**



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- మోటారు రంగ మెకానికులు తమ వృత్తి నైపుణ్యాన్ని పెంచుకొని ఉపాధి అవకాశాలను మరింత మెరుగుపర్చుకోవాలని ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సూచించారు. స్థానిక శేషగిరిభవంలో మంగళవారం జరిగిన ఏఐటీయూసీ అనుబంధ మోటార్ మెకానిక్ యూనియన్ జనరల్ బాడీ సమావేశానికి అయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. మెకానిక్ వృత్తిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న పేద కుటుంబాలని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల్లో మెకానికేలకు ప్రాధాన్యత ఇవ్వడంతోపాటు అత్యాధునిక పరికరాల కొనుగోలుకు వంద శాతం సబ్సిడీతో రుణాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. మెకానిక్లు సమిష్టిగా వుంది సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. డిసెంబర్ 26న ఖమ్మంలో జరగనున్న సిపిఐ శత వసంతాల బహిరంగ సభకు కుటుంబాలవారీగా తరలిరావాలని కోరారు. అనంతరం ఏఐటీయూసీ గుర్తింపు కార్డులను అందజేశారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, జిల్లా సమితి సభ్యులు గెద్దాడు నగేష్, యూనియన్ నాయకులూ ఎండి గౌస్, ఎస్ కె అక్బర్, అన్వర్, కృష్ణ, శ్రీనివాసరెడ్డి, రాజ్, తజ్, రాము తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ఆరుగురు వ్యక్తులకు జైలు శిక్ష..



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) - స్థానిక పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ఆరుగురు వ్యక్తులకు రెండు రోజులు జైలు శిక్ష తోపాటు వెయ్యి రూపాయలు జరిమానాను దమ్మపేట కోర్టు సివిల్ జడ్జి భవాని విధిస్తున్నట్టు మంగళవారం తీర్పునిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే ఎంతటి వారి కైనా శిక్షలు తప్పవని ఆయన హెచ్చరించారు. మత్తు పానీయాలకు దూరంగా ఉండి రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు వహించాలని ఆయన తెలిపారు.

# ఆర్చరీ సబ్ జూనియర్ బాలబాలికల జిల్లా స్థాయి సెలక్షన్ ట్రైల్స్



చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్చరీ అసోసియేషన్ అద్వర్యంలో సబ్-జూనియర్ బాల బాలికల జిల్లా స్థాయి ఆర్చరీ సెలక్షన్ ట్రైల్స్, పాల్వంచ మండలంలోని కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ నందు ఈ నెల 30-10-2025 ఉదయం 7:00 గం లకు నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పుట్ట శంకరయ్య మంగళవారం ప్రకటన ద్వారా తెలిపారు.ఈ పోటిల్లో ఎంపికైన అర్చరీలు తెలంగాణ ఇంటర్ డిస్ట్రిక్ట్ మినీ అర్చరీ ఛాంపియన్షిప్ పోటీలకు ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తరుపున పాల్గొంటారు. కావున ఆసక్తి గల వారు 29-10-2025 లోపు ఉమ్మడి ఖమ్మం భద్రాద్రి జిల్లా ఆర్చరీ అసోసియేషన్ వాట్స్ గ్రూపులో ఎంట్రీ నమోదు చేసుకోవాల్సిందిగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పుట్ట శంకరయ్య సూచించారు.మరిన్ని వివరాలకు సీనియర్ ఆర్చరీ క్రీడాకారులు జి మారప్ప,కోచ్ -9398284976.కె కళ్యాణి, కోచ్ -9515723780,పి నగేష్ -9570316729. సంప్రదించాలన్నారు.

# పోక్సో కేసులో వ్యక్తికి 20 సంవత్సరాల జైలు శిక్ష

మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)- పోక్సో కేసులో వ్యక్తికి కఠిన కారాగార శిక్ష విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ( ఫోక్సో స్పెషల్ జడ్జ్ అదనపు ఛార్జ్)ఎస్.సరిత మంగళవారం తీర్పు చెప్పారు. మణుగూరు మండలం వాగు మల్లారం కు చెందిన యువతి తన ఫిర్యాదులో మైనర్ అమ్మాయిని.. జానంపేట కు చెందిన గాడిద.శ్రీనివాస్ పై 2024 జూన్ 12వ తేదీన ఆగాయిత్యం చేయగా మణుగూరు పోలీస్ వారికి ఫిర్యాదు చేయగా ఇన్స్పెక్టర్ సతీష్ కేసు నమోదు చేశారు. సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ బి.రవీందర్ రెడ్డి దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారని కోర్టులో 11 మంది సాక్షులను విచారించగా... శ్రీనివాస్ పై నేరం రుజువు కాగా 20 సంవత్సరముల కఠిన కారాగార శిక్ష, రూ 10వేల జరిమానా విధించారు .తను జరిమానా చెల్లించనీ యెడల ఆరు నెలల కఠిన కారాగార శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ ను స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెలగల నాగిరెడ్డి నిర్వహించారు. కోర్టు నోడల్ ఆఫీసర్ ఎస్సై డి. రాఘవయ్య ,లైజాన్ ఆఫీసర్ సయ్యద్ అబ్దుల్ ఘని (కోర్టు డ్యూటీ ఆఫీసర్) అశోక్ లు సహకరించారు.